


# శివసూర్య


SHIVA SURYA TELUGU DAILY
RNI APTEL : 2023/88704
తెలుగు దిన పత్రిక








కర్నూలు సంపుటి : 03, సంచిక : 330 ఛీఫ్ ఎడిటర్.. పేజిలు : 08, వెల రూ. 2రూ/శనివారం -08 - ఆగష్టు - 2026

Published From Kurnool : Circulated at Srikakulam,VishakaPatanam,Vijayanagaram, East Godavari, West Godavari, Krishna, Guntur, Prakasam, Nellore, Chittoor,, Kadapa,


- ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అధ్యక్షతన గురువారం రాష్ట్ర సచివాలయంలో మంత్రి మండలి సమావేశం జరిగింది.
- ఈ కేబినెట్ సమావేశంలో పలు కీలక అంశాలపై మంత్రులకు సీఎం దిశానిర్దేశం చేశారు.
- మూడున్నర గంటల పాటు ఆయా అంశాలపై ముఖ్యమంత్రి చర్చించారు.
- స్థానిక ఎన్నికలకు మంత్రులు, కూటమి నేతలు సిద్ధంగా ఉండాలని దిశానిర్దేశం చేశారు.
- జగన్ అండ్ కో చేస్తున్న అరాచకాలను కంట్రోల్ చేయడానికి తనకు రెండు నిమిషాలు చాలని సీఎం చంద్రబాబు అన్నారు. కానీ అంత రాజకీయ ముసుగులో వారు నేరాలు చేస్తున్నారని ఆగ్రహించారు.
- డీఎస్సీపై చేస్తున్న రాద్ధాంతాన్ని కూడా అందరు గమనిస్తున్నారని తెలిపారు. అన్ని విషయాలు డీఎస్సీపై మనం ప్రజలకు వివరించామని అన్నారు.

### జగన్ అండ్ కోను కంట్రోల్ చేయడానికి

# నాకు రెండు నిమిషాలు చాలు

## ఈ నెలాఖరుకు వెలుగొండ ప్రాజెక్ట్‌ను ప్రారంభిస్తాం



ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అధ్యక్షతన గురువారం రాష్ట్ర సచివాలయంలో మంత్రి మండలి సమావేశం జరిగింది. ఈ కేబినెట్ సమావేశంలో పలు కీలక అంశాలపై మంత్రులకు సీఎం దిశానిర్దేశం చేశారు. మూడున్నర గంటల పాటు ఆయా అంశాలపై ముఖ్యమంత్రి చర్చించారు. స్థానిక ఎన్నికలకు మంత్రులు, కూటమి నేతలు సిద్ధంగా ఉండాలని దిశానిర్దేశం చేశారు.జగన్ అండ్ కో చేస్తున్న అరాచకాలను కంట్రోల్ చేయడానికి తనకు రెండు నిమిషాలు చాలని సీఎం చంద్రబాబు అన్నారు. మిగతా 2లో

# టీడీపీ అంటే తెలుగు దుశ్శాసన పార్టీ




- టీడీపీ అంటే తెలుగు దుశ్శాసన పార్టీ అని మండిపడ్డారు వైఎస్సార్‌సీపీ ఎమ్మెల్సీ వరుదు కళ్యాణి.
- ఒక మహిళను టీడీపీ మంత్రి వేధించడం దారుణం. కూటమిది మంత్రి వర్గమా లేక వేధింపుల వర్గమా అనే అనుమానం కలుగుతోంది అంటూ ఘాటు విమర్శలు చేశారు.

టీడీపీ అంటే తెలుగు దుశ్శాసన పార్టీ అని మండిపడ్డారు వైఎస్సార్‌సీపీ ఎమ్మెల్సీ వరుదు కళ్యాణి. ఒక మహిళను టీడీపీ మంత్రి వేధించడం దారుణం. కూటమిది మంత్రి వర్గమా లేక వేధింపుల వర్గమా అనే అనుమానం కలుగుతోంది మిగతా 2లో

# తోలు తీస్తాం.. కట్టేస్తాం



- ముఖ్యమంత్రి చంద్రబాబుపై ఏది పడితే అది మాట్లాడితే ఊరుకునేది లేదని టీడీపీ ఎమ్మెల్యే బోండా ఉమా హెచ్చరించారు.
- విజయవాడ సెంట్రల్ నియోజకవర్గంలో వైసీపీ నేతలు చేపట్టిన రిలే నిరాహార దీక్ష వద్ద నెలకొన్న పరిస్థితులపై ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు.
- డీఎస్సీలో అక్రమాలు జరిగాయంటూ రిలే నిరాహార దీక్షలు చేపట్టిన వైసీపీ నేతలపై మండిపడ్డారు.

ముఖ్యమంత్రి చంద్రబాబుపై ఏది పడితే అది మాట్లాడితే ఊరుకునేది లేదని టీడీపీ ఎమ్మెల్యే బోండా ఉమా హెచ్చరించారు. విజయవాడ సెంట్రల్ నియోజకవర్గంలో మిగతా 2లో

# సుప్రీం లీడర్‌తో మాట్లాడటం కష్టమే

- ఇరాన్-అమెరికా యుద్ధం నేపథ్యంలో ఇరాన్ అధ్యక్షుడు మసౌద్ పెజెష్కియాన్‌కు ఆ దేశ సైన్యానికి మధ్య విభేదాలు ఉన్నాయనే వార్తల నేపథ్యంలో పెజెష్కియాన్ కీలక వ్యాఖ్యలు చేశారు.



ఇరాన్-అమెరికా యుద్ధం నేపథ్యంలో ఇరాన్ అధ్యక్షుడు మసౌద్ పెజెష్కియాన్‌కు ఆ దేశ సైన్యానికి మధ్య విభేదాలు ఉన్నాయనే వార్తల నేపథ్యంలో పెజెష్కియాన్ కీలక వ్యాఖ్యలు చేశారు.దేశ సుప్రీం లీడర్ మొజ్తబా ఖమేనీతో ప్రస్తుతం నేరుగా మిగతా 2లో

### వర్షాల కోసం తెలంగాణ ప్రభుత్వం

# వరుణయాగం .. ముహూర్తం ఫిక్స్

## ఆగస్టు 10న నాగార్జునసాగర్‌లో వరుణయాగం

- యాగం నిర్వహించనున్న యాదగిరిగుట్ట ఆలయ వేద పండితులు, అర్చకులు
- పూర్ణాహుతి కార్యక్రమంలో పాల్గొననున్న రేవంత్ రెడ్డి

హైదరాబాద్: రాష్ట్రంలో సమృద్ధిగా వర్షాలు కురిసి నదులు, జలాశయాలు జలకళ సంతరించుకోవాలని, పంటలు బాగా పండాలని ఆకాంక్షిస్తూ తెలంగాణ ప్రభుత్వం వరుణ యాగం నిర్వహించాలని నిర్ణయించింది. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సూచనల మేరకు, నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి సారథ్యంలో ఆగస్టు 10వ తేదీన ఉమ్మడి నల్గొండ జిల్లా నాగార్జునసాగర్‌లోని విజయ విహార్ ప్రాంగణంలో ఈ యాగం వైభవంగా జరగనుంది. ఎల్ నినో ప్రభావం నుంచి విముక్తి కలిగి, కృష్ణా-గోదావరి నదులతో పాటు రైతాంగం సుభిక్షంగా ఉండాలనే ప్రత్యేక సంకల్పంతో ఈ మహా



క్రతువును చేపడుతున్నారు. యాదగిరిగుట్ట శ్రీలక్ష్మీనరసింహస్వామి దేవస్థానానికి చెందిన వేద పండితులు, అర్చకులతో పాటు మొత్తం 108 మంది రుత్వికులు 11 హోమకుండాలలో ఈ యాగాన్ని నిర్వహించనున్నారు. యాగ పూర్ణాహుతి కార్యక్రమంలో సీఎం రేవంత్ రెడ్డి ప్రత్యక్షంగా పాల్గొననున్నారు. రాష్ట్ర శ్రేయస్సును కాంక్షిస్తూ ఈ మహా వరుణ యాగాన్ని నిర్వహించేందుకు అధికారులు అన్ని ఏర్పాట్లు పూర్తి చేస్తున్నారని యాదగిరిగుట్ట దేవస్థానం పాలక మండలి చైర్మన్ తెలిపారు.

# మన పక్కనే ఉన్న వివక్షను తుడిచివేయొద్దా



- అగ్రవర్ణాలకు కవిత విజ్ఞప్తి.. రిజర్వేషన్లపై సంచలన వ్యాఖ్యలు
- నాకేం సంబంధం అని మాట్లాడుతున్నారు
- సమాజంలో వనరులు అందరికీ సమానంగా అందాలనేదే మనందరి ఆలోచన కావాలని తెలంగాణ రక్షణ సేకన అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత అన్నారు.

సమాజంలో వనరులు అందరికీ సమానంగా అందాలనేదే మనందరి ఆలోచన కావాలని మిగతా 2లో

### నైనీ గని నుంచి

## ఎన్‌టీపీసీకి చేరిన తొలి బొగ్గు రైలు.




- మంచిర్యాల, ఆగస్టు 6: మంచిర్యాల జిల్లా జైపూర్‌లోని సింగరేణి థర్మల్ పవర్ ప్రాజెక్ట్ కి ఒడిశాలోని నైనీ బ్లాక్ నుంచి బొగ్గు రావడం పట్ల తెలంగాణ డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క హర్షం వ్యక్తం చేశారు.
- ఇది చారిత్రాత్మక ఘట్టమని అభివర్ణించారు.
- గురువారం ఈ థర్మల్ పవర్ ప్రాజెక్ట్‌కు నైనీ బ్లాక్ నుంచి బొగ్గు లోడ్‌తో రైల్వే వ్యాగన్ వచ్చింది.

మంచిర్యాల, ఆగస్టు 6: మంచిర్యాల జిల్లా జైపూర్‌లోని సింగరేణి థర్మల్ పవర్ ప్రాజెక్ట్ కి ఒడిశాలోని నైనీ బ్లాక్ నుంచి బొగ్గు రావడం పట్ల తెలంగాణ డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క హర్షం వ్యక్తం చేశారు. ఇది చారిత్రాత్మక ఘట్టమని అభివర్ణించారు. మిగతా 2లో

## ఎవరి ప్రాణాలూ తీయాలనుకోవడం లేదు.. ఇరాన్‌ను ఒప్పించడమే నా మొదటి ప్రాధాన్యం

- ఇరాన్‌తో యుద్ధం కన్నా ఒప్పందానికే మొగ్గు చూపుతానన్న ట్రంప్
- అణ్వాయుధాలను అభివృద్ధి చేయనివ్వబోమని హెచ్చరిక



పశ్చిమాసియా దేశమైన ఇరాన్‌పై సైనిక చర్యకు బదులుగా ఆ దేశంతో ఒక ఒప్పందం కుదుర్చుకోవడానికే తాను ప్రాధాన్యం ఇస్తానని అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ స్పష్టం చేశారు. అయితే, టెహ్రాన్ అణ్వాయుధాలను అభివృద్ధి చేయడాన్ని ఎట్టి పరిస్థితుల్లోనూ అంగీకరించబోమని, దీనిని నిరోధించేందుకు మిగతా 2లో

# అన్ని పనులను ఒకే వ్యవస్థ పరిధిలోకి తేవాలి

## ఓఆర్ఆర్ నిర్వహణపై ఎప్పటికప్పుడు పర్యవేక్షణ చేపట్టాలి

- ఓఆర్ఆర్ నిర్వహణ సరిగా లేకపోవడం, దానిపై ఎక్కడికక్కడ వాహనాలను నిలపడం వల్ల అనేక ప్రమాదాలు జరుగుతున్నాయి
- కొంగరకలాన్ నుంచి ఫ్యూచర్ సిటీ వరకు ప్రారంభించిన రేడియల్ రోడ్డు 1ను డిసెంబర్ 9వ తేదీ నాటికి పూర్తి చేయాలి
- రేడియల్ రోడ్ల నిర్మాణంలో ఎదురయ్యే అడ్డంకులను వీలైనంత తొందరగా పరిష్కరించాలి



అన్ని పనులను ఒకే వ్యవస్థ పరిధిలోకి తేవాలి ఓఆర్ఆర్ నిర్వహణపై ఎప్పటికప్పుడు పర్యవేక్షణ చేపట్టాలి ఓఆర్ఆర్ నిర్వహణ సరిగా లేకపోవడం, దానిపై ఎక్కడికక్కడ వాహనాలను నిలపడం వల్ల అనేక ప్రమాదాలు జరుగుతున్నాయి కొంగరకలాన్ నుంచి ఫ్యూచర్ సిటీ వరకు ప్రారంభించిన రేడియల్ రోడ్డు 1ను డిసెంబర్ 9వ తేదీ మిగతా 2లో

### భయపడొద్దు, నేనున్నాను: టీఎంసీ-శివసేన

# రెబల్స్‌కు ప్రధాని మోదీ భరోసా

## ఎన్డీఏ కొత్త ఎంపీలతో ప్రధాని మోదీ బ్రేక్‌ఫాస్ట్ మీటింగ్

- టీఎంసీ, శివసేన రెబల్ ఎంపీలకు అభయమిచ్చిన ప్రధాని
- "ఆందోళన వద్దు, నేను మీతో ఉన్నాను" అంటూ భరోసా
- పార్లమెంటు కార్యకలాపాల్లో చురుగ్గా పాల్గొనాలని ఎంపీలకు సూచన



ఢిల్లీ: ప్రధాని నరేంద్ర మోదీ ఎన్డీయేలోని నూతన మిత్రపక్షాలకు, ముఖ్యంగా తృణమూల్ కాంగ్రెస్ (టీఎంసీ), శివసేన (ఉద్ధవ్ వర్గం) నుంచి వచ్చిన రెబల్ ఎంపీలకు కీలక భరోసా ఇచ్చారు. "ఎవరూ ఆందోళన మిగతా 2లో



## డీఎస్సీ లీకేజీపై సీబీఐ విచారణకు భయమెందుకు?: జగన్

డీఎస్సీ అభ్యర్థులపై దాడులను ఖండిస్తున్నామంటూ జగన్ ప్రకటన
లోకేశ్‌ను కాపాడేందుకే ప్రభుత్వం దాడులు చేయిస్తోందని ఆరోపణ
డీఎస్సీ లీకేజీ, అక్రమాలపై సీబీఐ విచారణ జరిపించాలని డిమాండ్
విద్యాశాఖ మంత్రి నారా లోకేశ్ వెంటనే రాజీనామా చేయాలన్న జగన్

## మాధవరం టిడిపి కార్యాలయంలో కండువాలు కప్పిన ఇంచార్జి



మంత్రాలయం, శివ సూర్య, ఆగస్టు 7 :మంత్రాలయం నియోజకవర్గంలో టిడిపికి మరింత బలం చేకూరింది. కోసిగి మండలం నెలకోసిగి గ్రామానికి చెందిన వైసీపీ ప్రముఖులు వీరస్వామి, చంద్రయ్య, హనుమంతు, తిక్కయ్య, మహాదేవ, ఓంకార, వీరారెడ్డి, రంగారెడ్డి, చిన్నారెడ్డితో సహా మొత్తం 25 కుటుంబాలు టిడిపిలో చేరారు. మంత్రాలయం మండలం మాధవరం టిడిపి కార్యాలయంలో నియోజకవర్గ ఇంచార్జి ఎన్. రాఘవేంద్ర రెడ్డి, అబ్జర్వర్ కె. హరి సమక్షంలో వారికి కండువాలు కప్పి ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఇంచార్జి రాఘవేంద్ర రెడ్డి మాట్లాడుతూ "కూటమి ప్రభుత్వ అభివృద్ధి, సంక్షేమ పథకాలను చూసి ప్రజలు స్వచ్ఛందంగా టిడిపి వైపు వస్తున్నారు. పార్టీలో చేరిన ప్రతి ఒక్కరికి సముచిత గౌరవం, బాధ్యతలు ఇస్తాం" అన్నారు.చేరిన నాయకులు మాట్లాడుతూ "రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధి, రాఘవేంద్ర రెడ్డి గారి ప్రజానిబద్ధ నాయకత్వం మమ్మల్ని ఆకర్షించాయి. ప్రజలకు సేవ చేయడానికే టిడిపిలో చేరాం" అని తెలిపారు. సీనియర్ నేతలు ముత్తురెడ్డి, జ్ఞానేష్, అయ్యన్న పాల్గొన్నారు.

# ప్రజల సమస్యలు తెలుసుకున్న టిడిపి నేతలు - కరపత్రాల పంపిణీ"



మంత్రాలయం, శివ సూర్య ,ఆగస్టు 7:మంత్రాలయం నియోజకవర్గ టిడిపి ఇంచార్జ్ రాఘవేంద్ర రెడ్డి ఆదేశాల మేరకు మండల వ్యాప్తంగా డోర్ టు డోర్ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భాగంగా మంత్రాలయం పట్టణంలో టీడీపీ నేతలు ఇంటింటికి వెళ్లి రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాలు, పార్టీ విధానాలను ప్రజలకు వివరిస్తూ కరపత్రాలు పంపిణీ చేశారు. మండల అధ్యక్షులు గోపాల్ రెడ్డి, పట్టణ అధ్యక్షుడు వరదరాజు నేతృత్వంలో జరిగిన ఈ కార్యక్రమంలో టిడిపి కార్యకర్తలు ప్రజల సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ప్రజల నుంచి వచ్చిన ఫిర్యాదులను పరిష్కారానికి చర్యలు తీసుకుంటామని నాయకులు హామీ ఇచ్చారు.ప్రజలు ప్రభుత్వ పథకాల పట్ల హర్షం వ్యక్తం చేస్తున్నారని, పార్టీ మరింత బలోపేతానికి కృషి చేస్తామని నాయకులు తెలిపారు.

## ఎల్‌నినో ప్రభావం నుంచి పంటలను కాపాడుకోండి - రైతులకు వ్యవసాయ అధికారి గణేష్ సూచన



మంత్రాలయం, శివ సూర్య ,ఆగస్టు 7:మంత్రాలయం మండలం వగరూరు గ్రామంలో మండల వ్యవసాయ అధికారి గణేష్ ఆధ్వర్యంలో 'రైతన్నా మీకోసం' అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా గణేష్ మాట్లాడుతూ "ఎల్‌నినో ప్రభావం కారణంగా ఈ ఏడాది వర్షాలు అసమానంగా ఉండే అవకాశం ఉంది. రైతులు వరి, వేరుశనగ వంటి పంటల్లో నీటి యాజమాన్యం పాటించాలి. విత్తనాలు, ఎరువుల నాణ్యత తప్పనిసరిగా చూసుకోవాలి. పంట నష్టం జరిగితే వెంటనే బీమా కంపెనీకి సమాచారం ఇవ్వాలి" అని తెలిపారు.ప్రభుత్వం అందిస్తున్న సబ్సిడీలు, పంట రుణాలు, పంటల బీమా పథకాలు, సేంద్రీయ వ్యవసాయం ప్రయోజనాలను రైతులకు వివరించారు. పంట నష్టాల నివారణకు ముందస్తు చర్యలు తీసుకోవాలని, ప్రభుత్వ పథకాలను సద్వినియోగం చేసుకోవాలని కోరారు. గ్రామ రైతులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# అభిషేకాలు, కుంకుమార్చనలతో మారుమోగిన మాంచాలమ్మ ఆలయం



మంత్రాలయం, శివ సూర్య ఆగస్టు 7:ఆషాడ శుక్రవారాన్ని పురస్కరించుకొని మంత్రాలయం గ్రామదేవత శ్రీ మాంచాలమ్మ దేవాలయంలో ప్రత్యేక పూజలు అంగరంగ వైభవంగా నిర్వహించారు.ఉదయం నుంచే అర్చకులు అమ్మవారికి పంచామృత అభిషేకం, క్షీరాభిషేకం, గంధాభిషేకాలు నిర్వహించారు. అనంతరం కుంకుమార్చనలు, సహస్రనామ అర్చనలు చేసి వివిధ రకాల పూలు, రూ.500 కరెన్సీ నోట్లతో అమ్మవారిని అందంగా అలంకరించారు. శ్రీ మఠం పీఠాధిపతి అమ్మవారికి విశేష పూజలు, నైవేద్యాలు సమర్పించి మంగళ హారతులు ఇచ్చారు.ఈ కార్యక్రమానికి మంత్రాలయం, చుట్టుపక్కల గ్రామాల నుంచి అధిక సంఖ్యలో భక్తులు తరలివచ్చి అమ్మవారిని దర్శించుకుని మొక్కులు తీర్చుకున్నారు. దేవస్థానం ఆవరణ భజనలు, మంగళ వాయిద్యాలతో మారుమోగింది.

## డీఎస్సీపై ధర్నాలు రాజకీయ డ్రామాలే - లోకేష్ సవాల్ కు జగన్ చర్చకు రావాలి: రాఘవేంద్ర రెడ్డి



మంత్రాలయం శివ సూర్య, ఆగస్టు 7:డీఎస్సీ ధర్నాపై గొడ్డలి పార్టీ చేస్తున్నది రాజకీయ డ్రామాలేనని మంత్రాలయం టీడీపీ ఇంచార్జ్ రాఘవేంద్ర రెడ్డి మండిపడ్డారు.మాధవరం టీడీపీ కార్యాలయంలో ఆయన మాట్లాడుతూ టీడీపీ ప్రభుత్వం మెగా డీఎస్సీని పారదర్శకంగా నిర్వహించి 16వేల మందికి పైగా ఉపాధ్యాయ ఉద్యోగాలు భర్తీ చేసిందన్నారు.అధికారంలో ఉన్న ఐదేళ్లలో నిరుద్యోగ యువతకు ఉద్యోగ అవకాశాలు కల్పించడంలో వైసీపీ ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని,ఇప్పుడు కూటమి ప్రభుత్వం ఉద్యోగాలు ఇస్తుంటే ఓర్వలేక ఆరోపణలు చేస్తోందని విమర్శించారు.హైకోర్టులో డీఎస్సీపై జగన్ కేసులు వేయించి,హైకోర్టు మొట్టికాయలు వేసినా గొడ్డలి పార్టీకి ఇంకా బుద్ధి రావడం లేదన్నారు."అధికారంలో ఉన్నప్పుడు డీఎస్సీపై నిరుద్యోగులకు సమాధానం చెప్పని గొడ్డలి పార్టీ.ఇప్పుడు ఉద్యోగాలు భర్తీ చేసిన ప్రభుత్వాన్ని ప్రశ్నించడం హాస్యాస్పదం.నిజంగా అక్రమాలు జరిగాయని ఆధారాలు ఉంటే బయటపెట్టాలి.రాజకీయ లబ్ధి కోసం నిరుద్యోగ యువతను రెచ్చగొట్టడం మానుకోవాలి"అని అన్నారు.డీఎస్సీపై ఆరోపణలు చేస్తున్న గొడ్డలి పార్టీ నేతలు విద్యాశాఖ మంత్రి లోకేష్ బాబు బహిరంగ సవాల్ కు సమాధానం చెప్పి చర్చకు రావాలని డిమాండ్ చేశారు."ఉద్యోగాలు ఇచ్చిన ప్రభుత్వంపై ధర్నాలు కాదు..గతంలో ఎందుకు పోస్టులు భర్తీ చేయలేదో వైసీపీ సమాధానం చెప్పాలి"అని అన్నారు.మీరు చేసేదంతా రాజకీయ డ్రామాలేనని,ఇలా చేసే ప్రజలు మీకు 11 సీట్లకు పరిమితం చేశారని ఆయన విమర్శించారు.

# ప్రమాదకర మలుపు వద్ద స్పీడ్ బ్రేకర్లు, వీధిలైట్లు వేయించాం - ఎస్సై మల్లికార్జున



మంత్రాలయం ,శివ సూర్య ,ఆగస్టు 7:మంత్రాలయం మండలం కల్లు దేవకుంట గ్రామం వద్ద జాతీయ రహదారిపై ఉన్న ప్రమాదకర మలుపు వద్ద ప్రమాదాలను నివారించేందుకు స్పీడ్ బ్రేకర్లు వేయించినట్లు మంత్రాలయం ఎస్సై మల్లికార్జున తెలిపారు.ఈ సందర్భంగా ఎస్సై మల్లికార్జున మాట్లాడుతూ "కల్లు దేవకుంట వద్ద ఉన్న ఈ మలుపు చాలా ప్రమాదకరంగా ఉంది. ఇక్కడ తరచుగా రోడ్డు ప్రమాదాలు జరుగుతున్నాయని గ్రామస్తులు మాకు ఫిర్యాదు చేశారు. వెంటనే ఉన్నతాధికారులు మరియు రోడ్లు-భవనాల శాఖ అధికారులతో సమన్వయం చేసి ఇక్కడ స్పీడ్ బ్రేకర్లను ఏర్పాటు చేయించాం. ఇకపై ప్రమాదాలు తగ్గుతాయని ఆశిస్తున్నాం. వాహనదారులందరూ కూడా ఈ ప్రాంతంలో వేగాన్ని తగ్గించి జాగ్రత్తగా వాహనాలు నడపాలి" అని అన్నారు. అదేవిధంగా చిలకలదోన గ్రామంలో వీధి లైట్లు పని చేయకపోవడంతో రాత్రి సమయంలో ప్రజలు, విద్యార్థులు ఇబ్బందులు పడుతున్నారని గ్రామస్తులు విజ్ఞప్తి చేయడంతో సంబంధిత విద్యుత్ శాఖ అధికారులతో మాట్లాడి వెంటనే వాటిని మరమ్మత్తులు చేయించి పనిలోకి తెచ్చినట్లు ఎస్సై పేర్కొన్నారు.ప్రజల నుండి వచ్చే ఏ చిన్న సమస్యనైనా వెంటనే పరిష్కరించేందుకు పోలీసు శాఖ ఎల్లప్పుడూ సిద్ధంగా ఉంటుందని, ప్రజలు నిర్భయంగా పోలీసులను సంప్రదించాలని ఎస్సై మల్లికార్జున సూచించారు.

# ఇచ్చిన హామీలు అమలు చేయకుండా కూటమి ప్రభుత్వం మోసం - వైసిపి



మంత్రాలయం,శివ సూర్య ,ఆగస్టు 7:డీఎస్సీ అక్రమాలు, నిరుద్యోగ భృతి, ఫీజు రీయింబర్స్‌మెంట్ తదితర అంశాలపై మంత్రాలయంలో రిలే నిరాహార దీక్షలు చేపట్టారు. రిలే నిరాహార దీక్షలో భాగంగా రెండో రోజు ఎమ్మెల్యే వై.బాలనాగిరెడ్డి, రాంపురం రెడ్డి సోదరుల ఆదేశాల మేరకు వైసిపి జిల్లా కార్యదర్శి / వైసిపి మండల ఇన్ చార్జ్ విశ్వనాథ్ రెడ్డి ఆధ్వర్యంలో స్థానిక నాయకులతో కలిసి దీక్షలో పాల్గొని సంఘీభావం తెలిపారు.ఈ సందర్భంగా విశ్వనాథ్ రెడ్డి మాట్లాడుతూ "కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత నిర్వహించిన డీఎస్సీలో పెద్ద ఎత్తున అక్రమాలు జరిగాయి. అర్హులైన నిరుద్యోగులకు అన్యాయం జరిగింది. వెంటనే ఈ అక్రమాలపై సిబిఐతో విచారణ జరిపించి దోషులను శిక్షించాలి" అని డిమాండ్ చేశారు.అదేవిధంగా ఎన్నికలకు ముందు కూటమి ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన హామీలను నిలబెట్టుకోవాలని అన్నారు. "ఎన్నికల ముందు ప్రతి నిరుద్యోగికి నిరుద్యోగ భృతి ఇస్తామని చెప్పారు. అదేవిధంగా ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిలను వెంటనే విడుదల చేయాలి. విద్యార్థుల భవిష్యత్తుతో ఆడుకోవడం మానేయాలి" అని ఆయన విమర్శించారు.కూటమి ప్రభుత్వం ప్రజలను మోసం చేస్తోందని, ఇచ్చిన హామీలను అమలు చేయకుండా కాలయాపన చేస్తోందని విశ్వనాథ్ రెడ్డి ఆరోపించారు. ప్రజా సమస్యలపై వైసిపి పోరాటం ఆగదని, ప్రభుత్వం స్పందించే వరకు ఆందోళనలు కొనసాగుతాయని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో స్థానిక వైసిపి నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## మంత్రాలయంలో 4.70 ఎకరాల భూ వివాదం - హైకోర్టు ట్రిబ్యునల్ క్షేత్ర స్థాయి విచారణ



మంత్రాలయం, శివ సూర్య ,ఆగస్టు 7మంత్రాలయం మండల కేంద్రంలోని సంత మార్కెట్ సమీపంలో గల సర్వే నెం.162/2 లో ఉన్న 4.70 ఎకరాల భూమిపై హండే అనుమంతు మరియు శ్రీ మఠం యాజమాన్యం మధ్య నెలకొన్న వివాదంపై హైకోర్టు ట్రిబ్యునల్ శుక్రవారం క్షేత్ర స్థాయి విచారణ చేపట్టింది.ఈ భూమి తమదని హండే అనుమంతు హైకోర్టును ఆశ్రయించారు. హైకోర్టు ఆదేశాల మేరకు ఎండోమెంట్ ట్రిబ్యునల్ న్యాయమూర్తి నాగమల్లేశ్వర రావు స్థానికంగా వచ్చి భౌగోళిక పరిస్థితులను పరిశీలించారు. ఈ సందర్భంగా మండల సర్వేయర్ అశోక్, గ్రామ సర్వేయర్ హేమచంద్ర ద్వారా సర్వే చేయించి భూమికి సంబంధించిన హద్దులను తనిఖీ చేశారు. సర్వే నివేదికను త్వరలో కోర్టుకు సమర్పిస్తామని ట్రిబ్యునల్ అధికారులు తెలిపారు. ఇదే పొలంలో తన పెద్ద కుమారుడు కృష్ణకుమార్ పేరున ఒక ఎకరా భూమిని గతంలో రిజిస్టర్ ఆఫీస్ లో రిజిస్టర్ చేయించినట్లు, ఆ భూమిలో వారు అనుభవంలో ఉండి కట్టడాలు నిర్మించుకున్నట్లు హండే అనుమంతు తెలిపారు. మిగిలిన భూమి కూడా తమకు చెందాలని కోరుతూ హైకోర్టులో కేసు వేసినట్లు పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో శ్రీ మఠం మేనేజర్లు ఎస్కే శ్రీనివాసరావు, హండే అనుమంతు, హండే కృష్ణ కుమార్, శ్రీ మఠం సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## అంగన్వాడి కేంద్రంలో తల్లిపాల వారోత్సవాలు..!

### శిశువు ఆరోగ్యానికి తల్లిపాలే అమృతం: సూపర్వైజర్ ఎం పద్మావతమ్మ...



హొళగుంద శివసూర్య న్యూస్ :- 07ఆగస్టు స్థానిక హొళగుంద మండలంలోనవజాత శిశువుల ఆరోగ్య సంరక్షణ కోసం మరియు తల్లిపాల ప్రాముఖ్యతపై అవగాహన కల్పించడం కోసం మహిళా, శిశు సంక్షేమ శాఖ హొళగుంద సూపర్వైజర్ పద్మావతమ్మ ఆధ్వర్యంలో జరిగింది. తదనంతరం సూపర్వైజర్ పద్మావతి మాట్లాడుతూ..దేశవ్యాప్తంగా ప్రతి సంవత్సరం ఆగస్టు 1 నుండి 7 వరకు ప్రపంచ తల్లిపాల వారోత్సవాలను పురస్కరించుకుని, ఐసిడిఎస్ ఆధ్వర్యంలోని అంగన్‌వాడీ కేంద్రాల ద్వారా ఈ వారోత్సవాలను గ్రామ మరియు పట్టణ స్థాయిల్లో ఘనంగా నిర్వహిస్తారు. ఈ వారోత్సవాల ముఖ్య ఉద్దేశాలు బిడ్డ పుట్టిన మొదటి గంటలోనే తల్లిపాలు ఇవ్వడం ఎంత ముఖ్యమో అవగాహన కల్పించడం. ముర్రుపాల ప్రాముఖ్యతప్రసవం తర్వాత వచ్చే చిక్కటి, పసుపు రంగు తొలి పాలను బిడ్డకు "మొదటి సహజ టీకా" అని వివరిస్తూ, వాటిని ఎట్టి పరిస్థితుల్లోనూ పారబోయకుండా బిడ్డకు తాగించాలని చెప్పడం.శిశువుకు మొదటి ఆరు నెలల వయసు వచ్చే వరకు నీళ్లు, తేనె, గ్లూకోజ్ వంటివి ఏవీ ఇవ్వకుండా.. కేవలం తల్లిపాలు మాత్రమే ఇవ్వాలని అన్నారు ఆరు నెలలు దాటిన తర్వాత నుండి రెండేళ్ల వయసు వరకు తల్లిపాలతో పాటు ఇంట్లో తయారుచేసిన మెత్తటి ఆహారాన్ని అందించాలన్నారు.గ్రామాల్లో తల్లిపాల ప్రాముఖ్యతపై పోస్టర్లు, బ్యానర్లతో అవగాహన ర్యాలీలు తీయడం.పిల్లలకు అంగన్‌వాడీ కేంద్రాల్లో అన్నప్రాసన కార్యక్రమాలు చేయడం.పాలు పట్టించే సరైన పద్ధతులు, మరియు తల్లిపాలు ఇవ్వడం వల్ల తల్లులకు వచ్చే ఆరోగ్య ప్రయోజనాలపై వివరించారు,తల్లిపాలు బిడ్డకు అమృతంతో సమానమని మరియు భవిష్యత్తులో వారికి రోగనిరోధక శక్తి పెరగడానికి ఇవి పునాది అని సమాజంలో ప్రచారం చేయడమే ఈ ఐసిడిఎస్ వారోత్సవాల ముఖ్య లక్ష్యం అన్నారు. ఈ కార్యక్రమంలో హొళగుంద సూపర్వైజర్ పద్మావతి అంగన్వాడీ టీచర్లు, ఆశ వర్కర్లు,గర్భిణీలు బాలింతలు తదితరులు పాల్గొన్నారు.



# మంత్రాలయం లో నూతనంగా నిర్మించిన మదీనా మసీదు ప్రారంభం



మంత్రాలయం , శివ సూర్య ,ఆగస్టు 7: నియోజకవర్గ కేంద్రమైన మంత్రాలయంలోని రాఘవేంద్రపురం కాలనీలో నూతనంగా నిర్మించిన మదీనా మసీదు ను ముస్లిం పెద్దలు , యూత్ కమీటి సభ్యులు అధ్వర్యంలో శుక్రవారం ఘనంగా ప్రారంభించారు. మసీదు ప్రారంభోత్సవం సందర్భంగా మసీదులో ఉదయం నుంచి ప్రత్యేక నమాజు లు , దువాలు చేశారు. మత గురువులను శాలువా కప్పి , పూలమాలలు వేసి మెమెంటో ఇచ్చి సన్మానించారు. ఈ సందర్భంగా ముస్లిం మత పెద్దలు మాట్లాడుతూ...మసీదు ముస్లిం సోదరుల అందరికీ ఆధ్యాత్మిక కేంద్రంగా నిలుస్తుందని, సమాజంలో శాంతి, సోదరభావం పెంపొందించాలని కోరారు. అనంతరం అన్నదాన కార్యక్రమం ఏర్పాటు చేశారు. మసీదు ను విద్యుత్ దీపాలతో సుందరంగా అలంకరించారు. ఈ కార్యక్రమంలో మసీదు పెద్దలు , ముస్లిం సోదరులు పాల్గొన్నారు.

## రైతులకు ఏలినినో నివారణ కార్యచరణ ప్రణాళిక పైన అవగాహన



మెళియాపుట్టి, శివ సూర్య ఆగస్టు 07: మెళియాపుట్టి మండల లో రైతు సేవా కేంద్ర పరిధిలో రైతన్న మీకోసం కార్యక్రమం నిర్వహించారు. వెంకటాపురం రైతు సేవ కేంద్రం పరిధిలో పాతపట్నం నియోజకవర్గ శాసనసభ్యులు మామిడి గోవిందరావు రైతులకు తగు సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో ముఖ్యంగా ప్రస్తుతం ఏలినినో ప్రభావం ఉన్నందువలన వ్యవసాయ మరియు అనుబంధ రంగాల అధికారులు రైతులు పండిస్తున్న పంట పొలాలను సందర్శించి పంట స్థితిగతులను ఆన్లైన్లో యాప్ ద్వారా సబ్మిట్ చేయడం జరుగుతుందని తెలిపారు.అలాగే ఈ కార్యక్రమం ద్వారా వాతావరణ సానుకూల పంటల ప్రణాళిక గురించి తెలియజేస్తూ....ప్రస్తుతం ఉన్న ఏలినినో పరిస్థితులపై రైతులకు సరైన సలహాలు సాంకేతిక మార్గదర్శకాలు ఇవ్వడం జరుగుతుందని అన్నారు. దీని ద్వారా రైతులను ఏలినినో ప్రభావం నుంచి సమర్థవంతంగా ఎదుర్కొనే విధంగా, ఈ రైతన్న మీకోసం కార్యక్రమము ద్వారా రైతులకు సూచనలు ఇవ్వడం జరుగుతుంది అని తెలిపారు.రైతులకు అవసరమైన సూచనలు సలహాలు ఎప్పటికప్పుడు అందించాలని శాసనసభ్యులు అధికారులను ఆదేశించారు.ఈ కార్యక్రమంలో ఎంపీడీవో నరసింహ ప్రసాద్ పండా, వ్యవసాయ అధికారి ఎస్ దాన కర్ణుడు వ్యవసాయ సహాయకులు క్రాంతి, లోకేష్, షణ్ముఖ పిఏసిఎస్ అధ్యక్షులు సలాన మోహన్ రావు, మండల టిడిపి నాయకులు నశీబాల వెంకటరావు, ఏఎంసి చైర్మన్ ప్రతినిధి దినకర్ , భాస్కర్ గౌడ్ శేఖర్,ఎండయ్య,లక్ష్మీనారాయణ, పలువురు రైతులు పాల్గొన్నారు.

# రెండేళ్ల పాలనలో సంక్షేమము అభివృద్ధి కూటమి ప్రభుత్వ ధ్యేయం

### గిరిజన గ్రామంలో ఇంటింటికి వెళ్లి అభివృద్ధిపై మాట్లాడిన ఎమ్మెల్యే ఎం జి ఆర్



మెళియాపుట్టి, శివ సూర్య ఆగస్టు 07: అభివృద్ధి సంక్షేమమే కూటమి ప్రభుత్వ ధ్యేయంగా పాతపట్నం శాసనసభ్యులు అసెంబ్లీ ప్రివిలేజ్ కమిటీ మెంబర్ మామిడి గోవిందరావు అన్నారు. శుక్రవారం ఇంటింటికి కార్యక్రమంలో భాగంగా దీనబంధుపురం పంచాయతీ కుడ్డబ గ్రామంలో తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలతో కలిసి డోర్ టు డోర్ క్యాంపెయిన్ చేశారు. ఈ సందర్భంగా శాసనసభ్యులు మాట్లాడుతూ....రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ప్రజల సంక్షేమమే లక్ష్యంగా పరిపాలన సాగుతోందని పేర్కొన్నారు. కూటమి ప్రభుత్వం రెండేళ్లు పూర్తి చేసుకున్న సందర్భంగా "రెండేళ్ల నమ్మకం -- సంక్షేమ విజయాలు, ప్రజా పాలన -- ఇంటింటికీ అభివృద్ధి" కార్యక్రమాన్ని నిర్వహించారు. గ్రామంలో ప్రతి ఇంటికీ వెళ్లి, గత రెండేళ్లలో ప్రభుత్వం అమలు చేసిన అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను ప్రజలకు వివరించారు. ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను ప్రభుత్వం ఒక్కొక్కటిగా అమలు చేస్తూ ప్రజల జీవితాల్లో సానుకూల మార్పులు తీసుకురావడానికి కృషి చేస్తోందని తెలిపారు. రైతులు, మహిళలు, యువత, విద్యార్థులు, వృద్ధులు, కార్మికులు సహా అన్ని వర్గాల ప్రజలకు ఉపయోగపడే విధంగా అనేక సంక్షేమ పథకాలు అమలు చేస్తున్నట్లు ఎమ్మెల్యే పేర్కొన్నారు. గ్రామీణ ప్రాంతాల గఅభివృద్ధికి ప్రత్యేక ప్రాధాన్యత ఇస్తున్నామని చెప్పారు. ఇందులో భాగంగా రహదారులు, తాగునీటి సదుపాయాలు, విద్య, వైద్యం, విద్యుత్, వ్యవసాయ రంగాల్లో గణనీయమైన పురోగతి సాధించామని వివరించారు. గ్రామ స్థాయిలో మౌలిక వసతుల కల్పనకు ప్రభుత్వం పెద్ద ఎత్తున నిధులు కేటాయించి అభివృద్ధి పనులు చేపడుతోందని స్పష్టం చేశారు.ఈ కార్యక్రమంలో పిఎసిఎస్ అధ్యక్షులు సలాన మోహనరావు, తెలుగుదేశం మండల పార్టీ అధ్యక్షుడు నంబాల వెంకటరావు, రాష్ట్ర గౌడ్ కార్పొరేషన్ డైరెక్టర్ భాస్కర్ గౌడ్, యూత్ అధ్యక్షులు బసవ పరమేశ్వర్ రెడ్డి, మాజీ సర్పంచ్ లూకలాపు భాస్కర్ రావు , జొన్న హేమంత్ ,తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



## ఎక్లాస్‌పూర్ ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలను సందర్శించిన జిల్లా కలెక్టర్ సి హెచ్ ప్రియాంక.

-----విద్యార్థి మృతి అత్యంత దు రదృష్టకరం.....

------బాధిత కుటుంబానికి ప్రభు త్వం అండగా ఉంటుంది....





నారాయణపేట జిల్లా-- ప్రతినిధి, 0 నారాయణపేట మండలం ఎక్లాస్ పూర్ ప్రభుత్వ ప్రాథమిక పాఠశా లను శుక్రవారం జిల్లా కలెక్టర్ సి హెచ్ ప్రియాంక సందర్శించారు. ఈ నెల 6 వ తేదీన ఆ పాఠశాల లో మూడో తరగతి విద్యార్థి రం జిత్ పాము కాటుకు గురై ఆసు పత్రి లో చికిత్స పొందుతూ మృ తి చెందిన దురదృష్టకర ఘటన నేపథ్యంలో కలెక్టర్ పాఠశాలను సందర్శించి, విద్యార్థి పాము కా టుకు గురైన తరగతి గది, కిటికీ లు,పాఠశాల పరిసరాలను ప్రత్య క్షంగా పరిశీలించారు.ఈ సందర్భం గా విద్యార్థి మృతి పట్ల కలెక్టర్ తీవ్ర దిగ్భ్రాంతి వ్య క్తం చేశారు. బాధిత కుటుంబాని కి ప్రభుత్వం అన్ని విధాలా అండ గా ఉంటుందని హామీ ఇచ్చారు.మన జిల్లాలోని ప్రభుత్వ పాఠశా లల్లో వేలాది మంది విద్యార్థులు విద్యను అభ్యసిస్తున్నారని, వా రికి ప్రభుత్వం అవసరమైన మౌ లిక వసతులు, విద్యా సదుపా యాలను కల్పిస్తోందనితెలిపారు అయినప్పటికీ ఎక్లాస్‌పూర్ పాఠ శాలలో జరిగినఈ ఘటనఅత్యం త బాధాకరమని,విచారం వ్యక్తం చేశారు.ఇటువంటి ఘటనలు పు నరావృతం కాకుండా,తక్షణచర్య లు చేపడతామని స్పష్టంచేశారు.పాఠశాలను సమగ్రంగా పరిశీలిం చి, అవసరమైన మరమ్మతులు, అభివృద్ధి పనులను వెంటనే చేప ట్టాలని ఇంజినీరింగ్ శాఖ అధికా రులకు ఆదేశాలు జారీ చేస్తామని తెలిపారు. ముఖ్యంగా పాఠశాల వెనుక భాగంలో ఉన్న పొదలు,చె ట్లు, కొండ ప్రాంతాలను పూర్తి గాశుభ్రపరిచి, విద్యార్థుల భద్రతకు అవసరమైన అన్ని చర్యలు తీసు కుంటామని చెప్పారు. బాధిత కు టుంబానికి ముఖ్య మంత్రి సహా యనిధి (సీఎం రిలీఫ్ ఫండ్) నుం చి ప్రత్యేక ఆర్థిక సహాయం అందే లా ఇప్పటికే సంబంధితప్రతిపాద నలు పంపించామని, అర్హత మేర కు త్వరిత గతిన సహాయం అం దిం చేలా చర్యలు తీసు కుంటా మని కలెక్టర్ భరోసా ఇచ్చారు. అ దేవిధంగా స్థానిక ప్రజా ప్రతినిధు లు, సర్పంచ్ తో సమన్వయం చే సుకొని,పాఠశాలలో టాయిలెట్లు, బాత్ రూములు,భద్రతా గోడలు, ఇతర మౌలిక వసతుల అభి వృద్ధికి అవసరమైన పరిపాలనా అ నుమతులను (సాంక్షన్ లు) తక్షణమే మంజూరు చేసేలా చర్యలు చేపడతామని తెలిపారు. విద్యా ర్థుల భద్రతే ప్రభుత్వానికి అత్యం త ప్రాధాన్యమని పేర్కొన్న కలెక్టర్ జిల్లాలోని అన్ని ప్రభుత్వ పాఠశా లలనుసమగ్రంగా సమీక్షించి,అవ సరమైన చోట మరమ్మతులు, అ భివృద్ధి పనులను వెంటనేచేపట్టి, ఇలాంటి ఘటనలుపునరావృతం కా కుండా అన్ని జాగ్రత్తలు తీసు కుంటామని ఆమె వెల్లడించారు.

## ప్రజా ఉద్యమాలకు విమలక్క సేవలు స్ఫూర్తిదాయకం... కరీంనగర్ లో ఘనంగా విమలక్క జన్మదిన వేడుకలు...



మానకొండూర్ గోపు మహిపాల్ రెడ్డి,అరుణోదయ సాంస్కృతిక సమాఖ్య ఉమ్మడి రాష్ట్రాల గౌరవ అధ్యక్షురాలు, తెలంగాణ యునైటెడ్ ఫ్రంట్ చైర్‌పర్సన్, తెలంగాణ ఉద్యమ గాయని, తెలంగాణ గాన కోకిల, బహుజన బతుకమ్మ కామ్రేడ్ విమలక్క జన్మదిన వేడుకలను పురస్కరించుకొని తెలంగాణ యునైటెడ్ ఫ్రంట్ కరీంనగర్ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. కరీంనగర్ నగరంలోని వీబీ ఫౌండేషన్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న అనాథ వృద్ధుల ఆశ్రమంలో శుక్రవారం టఫ్ కరీంనగర్ జిల్లా పూర్వ అధ్యక్ష, కార్యదర్శులు బొల్లం లింగమూర్తి, బిజిగిరి నవీన్ కుమార్ ఆధ్వర్యంలో కేక్ కట్ చేసి, వృద్ధులకు అన్నప్రసాద వితరణ నిర్వహించారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ టఫ్ జిల్లా పూర్వ అధ్యక్ష, కార్యదర్శులు బొల్లం లింగమూర్తి, బిజిగిరి నవీన్ కుమార్ మాట్లాడుతూ విమలక్కతెలంగాణ ఉద్యమ సమయంలో తన ఆట, పాటల ద్వారా ప్రజల్లో చైతన్యం నింపుతూ, ఉద్యమాన్ని రాష్ట్రవ్యాప్తంగా విస్తరించడంలో విమలక్క కీలక పాత్ర పోషించారని అన్నారు. ప్రజా ఉద్యమాలతో పాటు తెలంగాణ రాష్ట్ర సాధన ఉద్యమంలో ఆమె క్రియాశీలకంగా పనిచేశారని పేర్కొన్నారు.తెలంగాణ యునైటెడ్ ఫ్రంట్‌ను ఏర్పాటు చేసి తెలంగాణ రాష్ట్రవ్యాప్తంగా అన్ని కులాలు, మతాలు, వర్గాలను కలుపుకొని ప్రజా సమస్యలపై పెద్ద ఎత్తున ఉద్యమాలు నిర్వహించాల్సిన అవసరం ఉందని విమలక్క నిరంతరం ప్రజలకు పిలుపునిస్తున్నారని తెలిపారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత కూడా బడుగు, బలహీన వర్గాలకు పూర్తిస్థాయిలో న్యాయం జరగలేదని, ప్రజల సమస్యల పరిష్కారం కోసం ఇప్పటికీ విమలక్క నిరంతరం ప్రజల్లో ఉంటూ పోరాటాలు కొనసాగిస్తున్నారని అన్నారు.ప్రజల సమస్యలను ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్లడమే లక్ష్యంగా విమలక్క చేస్తున్న పోరాటాలు అభినందనీయమని, ఆమె చేపడుతున్న ప్రజా ఉద్యమాల్లో తాము భాగస్వాములు కావడం అదృష్టంగా భావిస్తున్నామని టఫ్ నాయకులు పేర్కొన్నారు.విమలక్క ఇలాంటి పుట్టినరోజులు మరెన్నో జరుపుకోవాలని, సంపూర్ణ ఆరోగ్యంతో మరింతకాలం ప్రజలకు అందుబాటులో ఉండి బడుగు, బలహీన వర్గాల హక్కుల కోసం పోరాటాలు కొనసాగించాలని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో టఫ్ ఆర్గనైజింగ్ సెక్రటరీ పల్లె నారాయణ గౌడ్, సర్వాయి పాపన్న గీత కార్మిక సంఘం రాష్ట్ర అధ్యక్షుడు కలర్ సత్తన్న, ఉద్యమకాల ఫోరం కరీంనగర్ అధ్యక్షుడు గౌడిశాల రమేష్ గౌడ్, కుల సంఘాల జేఏసీ కరీంనగర్ అధ్యక్షుడు లింగంపల్లి సత్యనారాయణ, రజక సంఘం అధ్యక్షుడు పూసాల సంపత్, ఎమ్మార్పీఎస్ అధ్యక్షుడు శ్రీనివాస్, ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.



## గ్రామీణ అభివృద్ధి కమిషనర్ రే ట్ కు బయలుదేరిన ఉపాధి హా మీ పథకం క్షేత్ర సహాయకులు.



నారాయణపేట జిల్లా-- ప్రతినిధి, 07 తమ సమస్యలు పరిష్కారం కో సం శుక్రవారం నారాయణపేట జి ల్లా ఉపాధి హామీ పథకం క్షేత్ర సహాయకులు హైదరాబాదు లోని గ్రామీణ అభివృద్ధి పంచాయతీ రాజ్ శాఖ కమిషనర్ డి.దివ్య ఐ ఏఎస్ ని కలిసి తమ సమస్యల పై వినతిపత్రం అందజేయడానికి బయలుదేరివెళ్లారు.ఈసందర్భం గా తెలంగాణ క్షేత్ర సహాయకుల సంఘం సిఐటియు రాష్ట్ర నాయ కులు బి.కాశీనాథ్, నారాయణపే ట జిల్లా నాయకులు ప్రసాద్ మా ట్లాడుతూ....గ్రామీణ ప్రాంతా ల్లో ఉన్న ఉపాధి హామీ పథకంలో బ డుగు బలహీన వర్గాలకు ఉపాధి హామీ పథకంలో క్షేత్రస్థాయిలో ప ని చేస్తున్న క్షేత్ర సహాయకుల స మస్యలు ఉన్నతాధికారుల దృష్టి కి తీసుకొని పోవడానికి కమిషన రేట్ బయలుదేరుతున్నమని తె లిపారు.గత20 సంవత్సరాలుగా ఉపాధి హామీ పథకంలోపనిచేస్తు న్నామని కనీస వేతనం, ఉద్యోగ భద్రత ,పీఎఫ్ ,ఈఎస్ఐ వంటి క నీసమైన సౌకర్యాలు నోచు కోవ డం లేదని ఆవేదన వ్యక్తంచేశారు క్షేత్ర సహాయకుల కు కనీస వేత నం26వేల రూపాయలు అమలు చేయాలని, క్షేత్ర సహాయకులకు శాపంగా మారిన సర్క్యులర్ 47 79 ను వెంటనే రద్దు చేయాలని డిమాండ్ చేశారు.పని దినాలను లక్ష్యంగా పెట్టి క్షేత్ర సహాయకుల ను మూడు కేటాగిరీలుగా ప్రభు త్వం విభజించిందని మూడవ కే టగిరిలో ఉన్న క్షేత్ర సహాయకుల ను పని లోకి రానివ్వడం లేదని, ఆందోళన వ్యక్తం చేశారు. క్షేత్ర స హాయకులు అందర్నీ ఒకే కేటగిరీలోకి ప్రభుత్వం మార్చాలని డి మాండ్ చేశారు.కూలీల సమస్య లు తాము కమీషనర్ గారి దృష్టి కి తీసు కొని పోతున్నమని తెలి పారు.ఉపాధి కూలీలకు కనీస వే తనం 800రూపాయలు అమలు చేసి రెండు పూటల ఫేస్ క్యాప్చర్ ను రద్దు చేయాలని అన్నారు. క మిషనరేట్కు బయలుదేరినవారి లో క్షేత్ర సహాయకుల సంఘం నా యకులు వెంకటేష్ నర్వ మండ లం, మహేష్ కుమార్, మాగనూ రు మండలం. నారాయణ పేట మండలం డి. కృష్ణయ్య, శివ కు మార్, కాంతారాజ్,భీమ్సప్ప త దితరులు ఉన్నారు.

## తెలంగాణ ఉపసర్పంచ్‌ల సంఘం రాష్ట్ర కార్యదర్శిగా గాండ్ల సురేష్...

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఉపసర్పంచ్‌ల సంఘం అధ్యక్షుడిగా అచ్చా నవీన్ నియామకం.



ప్రతినిధి తెలంగాణ రాష్ట్ర ఉపసర్పంచ్‌ల సంక్షేమ సంఘం రాష్ట్ర కార్యదర్శిగా మణుగూరు కు చెందిన గాండ్ల సురేష్ నియామకమయ్యారు. ఈ మేరకు హైదరాబాద్‌లో నిర్వహించిన ప్రత్యేక కార్యక్రమంలో సంఘం రాష్ట్ర అధ్యక్షుడు గోపాల్ నాయక్ చేతుల మీదుగా ఆయన నియామక పత్రాన్ని అందుకని, బాధ్యతలను స్వీకరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతు రాష్ట్రవ్యాప్తంగా ఉన్న ఉపసర్పంచ్‌ల సమస్యల పరిష్కారానికి, వారి హక్కుల సాధనకు నిరంతరం కృషి చేస్తానని తెలిపారు. సంఘం బలోపేతానికి, ఉపసర్పంచ్‌లకు సమాజంలో మరియు పంచాయతీ రాజ్ వ్యవస్థలో తగిన గౌరవం దక్కేల క్రియాశీలకంగా వ్యవహరిస్థానని ఈ సందర్భంగా తెలియచేసారు. భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఉపసర్పంచ్‌ల సంఘం జిల్లా అధ్యక్షుడిగా అచ్చా నవీన్ నియమితులయ్యారు..శుక్రవారం హైదరాబాద్‌లో నిర్వహించిన తెలంగాణ రాష్ట్ర ఉపసర్పంచ్‌ల సంఘం వేదికగా, రాష్ట్ర కమిటీ ప్రతినిధులు ఆయనకు అధికారిక నియామక పత్రాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న రాష్ట్ర కమిటీ నాయకులు మాట్లాడుతూ... గ్రామీణాభివృద్ధిలో ఉపసర్పంచ్‌ల పాత్ర కీలకమైనదని, వారి సమస్యల పరిష్కారానికి, హక్కుల సాధనకు అచ్చా నవీన్ జిల్లా స్థాయిలో చురుగ్గా పనిచేస్తారనే నమ్మకంతోనే ఈ బాధ్యతను అప్పగించినట్లు తెలిపారు. భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలోని ప్రజాప్రతినిధులను ఏకం చేస్తూ సంఘాన్ని బలోపేతం చేయాలని ఆకాంక్షించారు. ఈ సందర్భంగా అచ్చా నవీన్ మాట్లాడుతూ... తనపై నమ్మకంతో ఈ బాధ్యతను అప్పగించిన రాష్ట్ర కమిటీ నాయకులకు, సహకరించిన సభ్యులకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. జిల్లాలోని ఉపసర్పంచ్‌లు ఎదుర్కొంటున్న సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి పరిష్కారానికి కృషి చేస్తానని, ప్రతి ఒక్కరినీ కలుపుకొని సంఘ బలోపేతానికి నిరంతరం శ్రమిస్తానని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర ఉపసర్పంచ్‌ల సంఘం రాష్ట్ర ముఖ్య నాయకులు, వివిధ జిల్లాల ప్రతినిధులు మరియు ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

## చిట్కుల్ వడ్డెర కాలనీలో కౌన్సిలర్ మంజలి సంతోష దస్తగిరి ఆధ్వర్యంలో

ఆషాడ మాస అమ్మవారి తొట్టెల ఊరేగింపు



7 ఆగస్ట్‌పటాన్చెరు నియోజకవర్గ ఇస్నాపూర్ మున్సిపాలిటీ పరిధిలోని వడ్డెర కాలనీలోని తొమ్మిదవ వార్డ్ కౌన్సిలర్ మంజలి సంతోషి దస్తగిరి ఆధ్వర్యంలో ఘనంగా ఆషాడ మాసం పురస్కరించుకొని అమ్మవారికి తొట్టెల ఊరేగింపు కార్యక్రమం అంగరంగ వైభవంగా పోతురాజులను నృత్యాలతో సంస్కృతి సాంప్రదాయ పద్ధతితో అమ్మవారికి తొట్టెల ఊరేగింపు కార్యక్రమం నిర్వహించారు ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఉమ్మడి మెదక్ జిల్లా కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి నీల మధు ముదిరాజ్ విచ్చేసి ప్రత్యేక పూజలో పాల్గొని అమ్మవారి తొట్టెల ఫలహారం బండి శోభయాత్ర కార్యక్రమాన్ని ప్రారంభించారు అనంతరం ఘనంగా సన్మానించిన కౌన్సిలర్ మాజీ వార్డు సభ్యులు కాలనీవాసులు సన్మానించి శుభ స్వాగతం తెలిపారు ఈ కార్యక్రమంలో మెదక్ జిల్లా నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి నీలం మధు ముదిరాజ్ కౌన్సిలర్ మంజలి సంతోష దస్తగిరి, వడ్డెర కాలనీ సభ్యులు, మాజీ వార్డు సభ్యులు,చీవీ= యువసేన సభ్యులు కాలనీవాసులు తదితరులు పాల్గొన్నారు..

## ఉపాధ్యాయుల నిర్లక్ష్యం విద్యార్థులకు శాపం...

ఎమ్మెల్యే జారే ఆదినారాయణ ఆగ్రహం




అశ్వరావుపేట ఆర్సి / ఆగస్టు07(వ్యస్):ప్రభుత్వం కోట్లాది రూపాయలు నిధులు ఖర్చు చేస్తున్నా, ప్రభుత్వ పాఠశాలల్లో విద్యాబోధన తీరు దారుణంగా ఉందని అశ్వారావుపేట ఎమ్మెల్యే జారె ఆదినారాయణ ఆకస్మిక తనిఖీలో తేలింది.దమ్మపేట మండలం పాకలగూడెం ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో ఉపాధ్యాయుల నిర్లక్ష్యం ఎమ్మెల్యే పర్యటనతో బయటపడింది.



విద్యార్థుల చదువుల గుట్టు నేరుగా ఎమ్మెల్యే ముందే బయటపడంతో ఆయన ఉపాధ్యాయులపై తీవ్రస్థాయిలో ఆగ్రహం వ్యక్తం చేశారు. దమ్మపేట మండల పర్యటనలో భాగంగా ఎమ్మెల్యే జారె ఆదినారాయణ పాకలగూడెం ప్రైమరీ స్కూల్‌ను ఆకస్మికంగా తనిఖీ చేశారు. నేరుగా క్లాస్‌రూమ్‌లోకి వెళ్లి విద్యార్థులను పలు ప్రశ్నలు అడిగి, వారి చదువు సామర్థ్యాన్ని పరిశీలించారు. అయితే బోర్డుపై రాసిన అత్యంత సాధారణ పదాలను కూడా కొందరు విద్యార్థులు చదవలేకపోవడంతో ఎమ్మెల్యే తీవ్ర ఆశ్చర్యానికి, ఆగ్రహానికి గురయ్యారు."విద్యార్థుల భవిష్యత్తును తీర్చిదిద్దేందుకు ప్రభుత్వం కోట్లాది రూపాయలు ఖర్చు చేస్తుంటే.. విద్యాబోధనలో వచ్చే ఫలితం ఇదేనా? అసలు బడిలో ఏం బోధిస్తున్నారు? పిల్లల భవిష్యత్తుతో చెలగాటమాడితే ఎంతమాత్రం సహించేది లేదు" అంటూ ఉపాధ్యాయులను ప్రశ్నించారు.ఈ నిర్లక్ష్యంపై తక్షణమే స్పందించిన ఎమ్మెల్యే అక్కడికక్కడే జిల్లా విద్యాశాఖ అధికారిణికి ఫోన్ చేసి ఫిర్యాదు చేశారు. బాధ్యులైన ఉపాధ్యాయులపై తక్షణమే సమగ్ర విచారణ జరిపి కఠిన చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.పాఠశాలల్లో విద్య నాణ్యతా ప్రమాణాలు పెరిగేలా విద్యాశాఖ అధికారులు క్షేత్రస్థాయిలో నిరంతర పర్యవేక్షణ చేపట్టాలని స్పష్టం చేశారు.

## సామాజిక న్యాయ తెలంగాణకు కవితే రథసారథి: టి ఆర్ ఎస్ నియోజకవర్గ ఇంచార్జి దయాకర్ రెడ్డి



జనం, సంగారెడ్డి ప్రతినిధి సామాజిక సంకల్ప సభ ఘనవిజయంకవిత అక్క సందేశం రాజకీయ పార్టీలో దాడ పుట్టిస్తోంది బైపాస్ రోడ్డు, రాజీవ్ పార్క్ పనుల్లో నాణ్యత లోపం అభివృద్ధి పనులపై ఎమ్మెల్యే పిర్యాదు చేసిన పట్టించుకొని కలెక్టర్ తెలంగాణలో సామాజిక న్యాయం సాధించగల నాయకత్వం తెలంగాణ రక్షణ సేన చీఫ్ కల్వకుంట్ల కవితదేనని తెలంగాణ రక్షణ సేన సంగారెడ్డి నియోజకవర్గ ఇన్‌చార్జి దయాకర్ రెడ్డి అన్నారు. గురువారం సరూర్‌నగర్ స్టేడియంలో నిర్వహించిన సామాజిక న్యాయ తెలంగాణ సంకల్ప సభ ఘనవిజయంసాధించిందని, ఆ సభలో కవిత చేసిన ప్రసంగం ప్రతి వర్గాన్నీ ఆలోచింపజేసిందని ఆయన పేర్కొన్నారు.శుక్రవారం మీడియాతో మాట్లాడిన దయాకర్ రెడ్డి, గత బీఆర్ఎస్ ప్రభుత్వం, ప్రస్తుతం అధికారంలో ఉన్న కాంగ్రెస్ ప్రభుత్వం రెండూ బీసీలను కేవలం ఓటు బ్యాంకుగా మాత్రమే ఉపయోగించుకున్నాయని ఆరోపించారు. సామాజిక న్యాయం కోసం స్పష్టమైన సంకల్పంతో ముందుకు సాగుతున్న నాయకురాలు కవిత మాత్రమేనని ప్రజల్లో విశ్వాసం పెరిగిందన్నారు. సభ విజయవంతానికి కృషి చేసిన ప్రతి ఒక్కరికీ ఆయన కృతజ్ఞతలు తెలిపారు.సంగారెడ్డి పట్టణంలో జరుగుతున్న అభివృద్ధి పనులపై తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేసిన ఆయన, ముఖ్యంగా రూ.12 కోట్లతో చేపడుతున్న బైపాస్ రోడ్డు నిర్మాణం, రూ.3 కోట్లతో చేపడుతున్న రాజీవ్ పార్క్ అభివృద్ధి పనుల్లో నాణ్యత లోపించిందనిఆరోపించారు. 100 అడుగుల వెడల్పుతో నిర్మించాల్సిన బైపాస్ రోడ్డును 80 అడుగులకే పరిమితం చేస్తున్నారని, రోడ్డులో డివైడర్లు, సెంట్రల్ లైటింగ్ వంటి మౌలిక సదుపాయాలు కనిపించడం లేదన్నారు.అభివృద్ధి పనుల్లో అధికారుల నిర్లక్ష్యం స్పష్టంగా కనిపిస్తోందని, జిల్లా కలెక్టర్ వెంటనే సమగ్ర విచారణ చేపట్టాలని డిమాండ్ చేశారు. అధికార పార్టీ అండతో నాసిరకం పనులు జరుగుతున్నా ఎవరూ పట్టించుకోవడం లేదని, ప్రజాప్రతినిధులు ఫిర్యాదులు చేసినా స్పందన లేకపోవడం అనుమానాలకు తావిస్తోందన్నారు.రాజీవ్ పార్క్ అభివృద్ధి పనుల అంచనాలను రూ.3 కోట్ల నుంచి రూ.6 కోట్లకు పెంచి కూడా నాణ్యతలేని పనులు చేపడుతున్నారని ఆరోపించిన దయాకర్ రెడ్డి, ప్రణాళిక లేకుండా అభివృద్ధి కార్యక్రమాలు అమలు చేస్తున్నారని విమర్శించారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను అమలు చేయడంలో విఫలమైందని, ప్రజల్లో ప్రభుత్వంపై అసంతృప్తి పెరుగుతోందన్నారు.సంగారెడ్డి మున్సిపాలిటీలో పలు అవకతవకలు జరుగుతున్నాయని ఆరోపిస్తూ, పబ్లిసిటీ బోర్డుల ద్వారా రావాల్సిన ఆదాయాన్ని వసూలు చేయకుండా లక్షల రూపాయల బకాయిలు పేరుకుపోయాయని అన్నారు. దీనిపై కూడా సమగ్ర విచారణ జరిపి బాధ్యులపై చర్యలు తీసుకోవాలని ఆయన డిమాండ్ చేశారు.దేశంలో ఏ రాజకీయ పార్టీ నిర్వహించని స్థాయిలో సామాజిక న్యాయ తెలంగాణ సంకల్ప సభను విజయవంతంగా నిర్వహించామని, అన్ని వర్గాలకు సమాన న్యాయం చేయాలనే కవిత సంకల్పానికి ప్రజల నుంచి విశేష ఆదరణ లభించిందని పేర్కొన్నారు.

## సంగారెడ్డి, సదాశివపేట లో దుర్గమ్మ తల్లి జాతర ల్లో పాల్గొన్న జగ్గారెడ్డి

సదాశివపేట లోపోతరాజు లతో కలిసి చిందులు వేసిన జగ్గారెడ్డి



జనం, సంగారెడ్డి ప్రతినిధి సంగారెడ్డి లో దుర్గమ్మ తల్లి ని దర్శించుకుని పూజలు చేసిన జగ్గారెడ్డి , నిర్మలప్రజలంతా సుఖ సంతోషాలతో, ఆరోగ్యంతో ఉండాలని అకాక్షించిన జగ్గారెడ్డిసదాశివపేట, సంగారెడ్డి పట్టణాల్లో నిర్వహించిన దుర్గమ్మ తల్లి జాతర మహోత్సవాలలో జగ్గారెడ్డి పాల్గొన్నారు. సదాశివపేట లో అమ్మవారిని దర్శించుకుని హారతి ఇచ్చారు. అనంతరం పోతరాజు లు, భక్తులతో కలిసి జగ్గారెడ్డి స్టేతెప్పులేశారు. భారీ సంఖ్య లో జాతరకు తరలివచ్చిన ప్రజలతో ఆయన మమేకమయ్యారు.



జగ్గారెడ్డి తో చేతులు కలిపేందుకు, సెల్ఫీలు తీసుకునేందుకు పోటీ పడ్డారు.సంగారెడ్డి పాత బస్టాండ్ సమీపంలో ని దుర్గమ్మ జాతర ఉత్సవం లో జగ్గారెడ్డి కుటుంబ సభ్యులు పాల్గొన్నారు. వారితో కలిసి జగ్గారెడ్డి అమ్మవారిని దర్శించుకున్నారు. ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం శివ సత్తుల రంగం ను ఆలకించారు. ఆ తర్వాత నిర్వహించిన జాతర క్రతువు ను జగ్గారెడ్డి దగ్గరుండి జరిపించారు. పోతరాజు లతో కలిసి హుషారుగా చిందులేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆషాఢమాసం సందర్భంగా ఏటా దుర్గమ్మ తల్లి జాతర ను నిర్వహించుకుని అమ్మవారికి నైవేద్యం సమర్పించడం ఆనవాయితీగా వస్తోంది అన్నారు. ప్రజలంతా భక్తి శ్రద్ధలతో అమ్మవారికి మొక్కులు చెల్లించుకుంటార న్నారు. అమ్మవారి దయతో ప్రజలంతా సుఖ సంతోషాలతో ఉండాలని ఆకాక్షించారు. ఈ నెల 9 న బోనాల మహోత్సవాన్ని ఘనంగా నిర్వహించేందుకు ఏర్పాట్లు చేశామన్నారు.

## తెలంగాణలో నిరుద్యోగులకు మరో గుడ్ న్యూస్.. మరో 1501 పోస్టుల భర్తీకి ఈ నెలలో నోటిఫికేషన్...!




భద్రాద్రి కొత్తగూడెం జిల్లా పినపాక నియోజకవర్గం ఆగస్టు 07 :తెలంగాణలో నిరుద్యోగులకు రేవంత్ రెడ్డి మరో భారీ శుభవార్త చెప్పేందుకు రెడీ అయింది. ప్రభుత్వ ఉద్యోగాల కోసం ఎదురుచూస్తున్న నిరుద్యోగులకు బిగ్ రిలీఫ్ కల్పించనుంది. తెలంగాణ పబ్లిక్ సర్వీస్ కమిషన్ (టీజీపీఎస్సీ) మరో భారీ నియామక ప్రక్రియకు సిద్ధమవుతున్నట్లు సమాచారం. మొత్తం 1,501 ప్రభుత్వ పోస్టుల భర్తీకి ఈ నెలలోనే నోటిఫికేషన్ విడుదలయ్యే అవకాశం ఉందని అధికార వర్గాల సమాచారం. ఈ నియామకాల్లో అత్యధికంగా 1,393 ఫారెస్ట్ బీట్ ఆఫీసర్ (ఎఫ్‌బీఓ) పోస్టులు ఉండగా.. 108 అసిస్టెంట్ స్టాటిస్టికల్ ఆఫీసర్ (ఏఎస్ఓ) పోస్టులను కూడా భర్తీ చేయనున్నట్లు తెలుస్తోంది. ఇటీవలె పోలీస్ ఎస్సైలు, కానిస్టేబుల్ ఉద్యోగాల భర్తీకి తెలంగాణ పోలీస్ రిక్రూట్‌మెంట్ బోర్డు (టీఎస్ఎల్‌పీఆర్‌బీ) నోటిఫికేషన్ విడుదలచేసింది..అటవీ శాఖతో పాటు స్టాటిస్టిక్స్ విభాగంలో ఖాళీలను భర్తీ చేయడం ద్వారా ప్రభుత్వ సేవలను మరింత బలోపేతం చేయాలని రేవంత్ రెడ్డి ప్రభుత్వం భావిస్తున్నట్లు తెలుస్తోంది. ఈ నియామక ప్రక్రియను పారదర్శకంగా నిర్వహించడంతో పాటు అభ్యర్థులకు ఇబ్బందులు లేకుండా పరీక్షల షెడ్యూల్‌ను రూపొందించేందుకు టీజీపీఎస్సీ కసరత్తు చేస్తోంది. ప్రస్తుతం పోలీస్ నియామక పరీక్షలతోపాటు.. నవంబర్‌లో జరగనున్న యూపీఎస్సీ పరీక్షలు.. ఆ తర్వాత పదో తరగతి, ఇంటర్మీడియట్ పరీక్షలు, అలాగే గ్రూప్స్, ఈఏపీసీఈటీ వంటి ప్రధాన పరీక్షల షెడ్యూళ్లను పరిగణనలోకి తీసుకుని ఈ ఉద్యోగాల తేదీలను నిర్ణయించే అవకాశం ఉంది. పరీక్షలు ఒకదానితో మరొకటి అడ్డురాకుండా ఉండేందుకు ప్రత్యేక ప్రణాళికతో షెడ్యూల్ సిద్ధం చేస్తున్నట్లు తెలుస్తోంది.

### ఎఫ్‌బీఓ పోస్టులకు ఇంటర్ అర్హత..

ఫారెస్ట్ బీట్ ఆఫీసర్ (ఎఫ్‌బీఓ) పోస్టులకు ఇంటర్మీడియట్ విద్యార్హత ఉండే అవకాశం ఉంది. అధికారిక నోటిఫికేషన్ విడుదలైన తర్వాత విద్యార్హత, వయోపరిమితి, రిజర్వేషన్లు, దరఖాస్తు ఫీజు, జీతభత్యాలు వంటి పూర్తి వివరాలను టీజీపీఎస్సీ వెల్లడించనుంది. ఫారెస్ట్ బీట్ ఆఫీసర్ నియామక ప్రక్రియలో ప్రధానంగా 3 దశలు ఉండే అవకాశం ఉంది. కంప్యూటర్ ఆధారిత (సీబీటీ) రాత పరీక్ష.. ఫిజికల్ మెజర్‌మెంట్ టెస్ట్, ఫిజికల్ ఎఫీషియన్సీ టెస్ట్. రాత పరీక్షల్లో ఆబ్జెక్టివ్ తరహా ప్రశ్నలు ఉంటాయి. ఆ తర్వాత శారీరక పరీక్షల్లో అర్హత సాధించిన అభ్యర్థులను తుది ఎంపికకు పరిగణనలోకి తీసుకుంటారు. ప్రాథమిక సమాచారం ప్రకారం.. పురుష అభ్యర్థులు 4 గంటల్లో 25 కిలోమీటర్లు.. మహిళా అభ్యర్థులు 4 గంటల్లో 16 కిలోమీటర్లు నడిచి ఫిజికల్ టెస్ట్ పూర్తి చేయాల్సి ఉంటుందని తెలుస్తోంది.

## చలో హైదరాబాద్, తరలి వెల్లిన టి. ఎమ్. ఆర్. పి.ఎస్. నాయకు లు.



నారాయణపేట జిల్లా--నారాయణ పేట జిల్లా, మరికల్ మండలం టి.ఎం.ఆర్.పి.ఎస్ నా యకులు కార్యకర్తల ఆధ్వర్యంలో టి. ఎమ్. ఆర్.పి.ఎస్. వ్యవ స్థాపక అధ్యక్షులు ఇటుక రాజు (మాదిగ) ఆదేశాల మేరకు శుక్ర వారం చలో హైదరాబాద్ తరలి వెళ్లారు. ఈ సందర్భంగా టి.ఎం. ఆర్. పి. ఎస్ రాష్ట్ర అధ్యక్షులు, సిరి సనోళ్ల బాల్ రాజు (మాదిగ) మాట్లాడుతూ..... తెలంగాణ రా ష్ట్రంలో ఉన్న ఉమ్మడి10 జిల్లాల టీ.ఎమ్.ఆర్.పి.ఎస్. కార్యకర్తల ఆధ్వర్యంలో తలపెట్టిన ఈ కార్య క్రమం మంగళవారం తేదీ 11-08 2026 న, ఉమ్మడి జిల్లా కలెక్టర్లకు పలుడిమాండ్లతో కూడుకున్న వినతి పత్రాల ను సమర్పించే విషయంపై మరికల్ మండలంనుం డి రాష్ట్ర ఉపాధ్యక్షులు నర్వకృష్ణ య్య మాదిగ,రాష్ట్ర కార్యదర్శిజో గు రామస్వామి మాదిగ,జిల్లా అ ధ్యక్షులు ఎలుక బాలరాజు మాది గ, సీమ బాలకృష్ణ,మరికల్ మం డల అధ్యక్షులు గూప నర్సింలు , ధన్వాడ మండల అధ్యక్షులు క లూరు నర్సిములు, సీమ శ్రీనివా సులు,సీమ నరసింహ,సీమ గోవ ర్ధన్, సీమ ఆనంద్, తిరుమల రా యుడు తదితరులు పాల్గొన్నారు

## సంగారెడ్డి జిల్లా పటాన్ చెరు నియోజకవర్గం
## చిట్కుల్ గ్రామంలో శ్రీ4కట్ట మైసమ్మ దుర్గమ్మ పోచమ్మ జాతర మహోత్సవం

ఆర్.టి.ఐ (ఎక్స్ప్రెస్ న్యూస్)7 ఆగస్ట్పటాన్ చెరు నియోజకవర్గ ఇస్నాపూర్ మున్సిపాలిటీ పరిధిలో



చిట్కుల్ గ్రామ పెద్దల ఆధ్వర్యంలో ఘనంగా ఆషాడ మాసం పురస్కరించుకొని కట్ట మైసమ్మ దుర్గమ్మ పోచమ్మ అమ్మవార్లకు ప్రత్యేక పూజలు అంగరంగ వైభవంగా నిర్వహించారు పోతురాజులను నృత్యాలతో సంస్కృతి సాంప్రదాయ పద్ధతితో అమ్మవారికి శ్రీ దుర్గమ్మ పోచమ్మ తల్లి ఆశీర్వాదంతో చిట్కుల్ గ్రామం



అదేవిధంగా రాష్ట్ర ప్రజలు సుఖశాంతులతో అష్టైశ్వర్యాలతో పాడిపంటలతో సంతోషంగా ఉండాలని కట్ట మైసమ్మ దుర్గమ్మ పోచమ్మ అమ్మవార్లకు ప్రత్యేక పూజలు నిర్వహించారు అనంతరం బండ్ల బోనాలతో తొట్టెల ఊరేగింపు కార్యక్రమం నిర్వహించారు.ఈ కార్యక్రమంలో స్థానిక కౌన్సిలర్లు కవిత మధు, సరిత నరేందర్ రెడ్డి,సంతోషి దస్తగిరి, ఆంజనేయులు, వెంకటేష్, కో ఆప్షన్ సభ్యులు విష్ణువర్ధన్ రెడ్డి, ఇస్నాపూర్ మున్సిపల్ కమిషనర్ వెంకట కిషన్ మున్సిపల్ అధికారులు, పటాన్చెరు సీఐ రవీందర్ పోలీసులు, మెదక్ జిల్లా నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి నీలం మధు, మాజీ ఎంపీపీ శ్రీశైలం యాదవ్, చాకలి వెంకటేశం,మాజీ సర్పంచ్ రవీందర్, మాజీ వార్డు సభ్యులు, గ్రామ పెద్దలు, ప్రజలు, మహిళలు,తదితరులు పాల్గొన్నారు..

## చలో హైదరాబాద్, తరలి వెల్లిన టి. ఎమ్. ఆర్. పి.ఎస్. నాయకు లు.

నారాయణపేట జిల్లా-- ప్రతినిధి,07 నారాయణ పేట జిల్లా, మరికల్ మండలం టి.ఎం.ఆర్.పి.ఎస్ నా



యకులు కార్యకర్తల ఆధ్వర్యంలో టి. ఎమ్. ఆర్.పి.ఎస్. వ్యవ స్థాపక అధ్యక్షులు ఇటుక రాజు (మాదిగ) ఆదేశాల మేరకు శుక్ర వారం చలో హైదరాబాద్ తరలి వెళ్లారు. ఈ సందర్భంగా టి.ఎం. ఆర్. పి. ఎస్ రాష్ట్ర అధ్యక్షులు, సిరి సనోళ్ల బాల్ రాజు (మాదిగ) మాట్లాడుతూ..... తెలంగాణ రా ష్ట్రంలో ఉన్న ఉమ్మడి10 జిల్లాల టీ.ఎమ్.ఆర్.పి.ఎస్. కార్యకర్తల ఆధ్వర్యంలో తలపెట్టిన ఈ కార్య క్రమం మంగళవారం తేదీ 11-08 2026 న, ఉమ్మడి జిల్లా కలెక్టర్లకు పలుడిమాండ్లతో కూడుకున్న వినతి పత్రాల ను సమర్పించే విషయంపై మరికల్ మండలంనుం డి రాష్ట్ర ఉపాధ్యక్షులు నర్వకృష్ణ య్య మాదిగ,రాష్ట్ర కార్యదర్శిజో గు రామస్వామి మాదిగ,జిల్లా అ ధ్యక్షులు ఎలుక బాలరాజు మాది గ, సీమ బాలకృష్ణ,మరికల్ మం డల అధ్యక్షులు గూప నర్సింలు , ధన్వాడ మండల అధ్యక్షులు క లూరు నర్సిములు, సీమ శ్రీనివా సులు,సీమ నరసింహ,సీమ గోవ ర్ధన్, సీమ ఆనంద్, తిరుమల రా యుడు తదితరులు పాల్గొన్నారు

## రేపు ప్రపంచ ఆదివాసి దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించాలి.

**ఏఎస్‌యూ కొమురంభీం ఆసిఫాబాద్ జిల్లా ప్రధాన కార్యదర్శి తొర్రెం చిరంజీవి పిలుపు.**



బెజ్జూరు, ఆగస్టు : ప్రపంచ ఆదివాసి దినోత్సవాన్ని పురస్కరించుకొని ఆగస్టు 9న కొమురంభీం ఆసిఫాబాద్ జిల్లాలోని అన్ని నియోజకవర్గాలు, మండలాలు, ఆదివాసి గ్రామాలు, తండాలు, గూడెల్లో వేడుకలను ఘనంగా నిర్వహించాలని ఆదివాసి విద్యార్థి విభాగం (ఏఎస్‌యూ) జిల్లా ప్రధాన కార్యదర్శి తొర్రెం చిరంజీవి పిలుపునిచ్చారు.బెజ్జూరు మండలం కుకుడ గ్రామానికి చెందిన తొర్రెం చిరంజీవి గురువారం విడుదల చేసిన ప్రకటనలో మాట్లాడుతూ, ప్రపంచ ఆదివాసి దినోత్సవం ఆదివాసీల చరిత్ర, సంస్కృతి, సంప్రదాయాలు, ఆత్మగౌరవం, హక్కులను చాటిచెప్పే విశిష్టమైన రోజు అని పేర్కొన్నారు. ఈ సందర్భంగా ప్రతి గ్రామంలో ఆదివాసి జెండా ఆవిష్కరణ, ర్యాలీలు, సాంస్కృతిక కార్యక్రమాలు, సభలు, యువజన సమావేశాలు నిర్వహించి వేడుకలను విజయవంతం చేయాలని కోరారు. ఆదివాసి యువత, విద్యార్థులు, మహిళలు, ప్రజాప్రతినిధులు, సామాజిక సంఘాల నాయకులు పెద్ద సంఖ్యలో పాల్గొని కార్యక్రమాలను విజయవంతం చేయాలని ఆయన విజ్ఞప్తి చేశారు. ఆదివాసీల ఐక్యతను బలోపేతం చేస్తూ రాజ్యాంగబద్ధ హక్కుల పరిరక్షణకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని ఈ సందర్భంగా ఆయన పిలుపునిచ్చారు.

# ఆరోగ్య శ్రీ పథకాన్ని ప్రారంభించిన రోజుని ఘనంగా నిర్వహించిన -ఈసంపల్లి కృష్ణ మాదిగ

ప్రతినిధి ఆరోగ్యశ్రీ సాధించినటువంటి రోజుని ఈరోజు మండల కేంద్రంలోని ఎస్సీ కాలనీలో ఈసంపల్లి కృష్ణమాదిగ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ..పేద కుటుంబాలకు చెందిన చిన్న పిల్లల గుండెజబ్బుల నివారణ చికిత్స కోసం పద్మశ్రీ మందకృష్ణ మాదిగ ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపకుడు చేసిన పోరాటం ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ లోనే సామాజిక ఆరోగ్య చరిత్రలో ఒక మైలురాయిగా నిలిచింది కేవలం కుల రిజర్వేషన్ల కోసమే కాకుండా మానవతా దృక్పథంతో ఆయన చేసిన ఈ ఉద్యమం ఎందరో పేద చిన్నారుల ప్రాణాలను కాపాడింది. ఈ పోరాటంలో ఆయన పోషించిన కీలక పాత్ర మరియు ప్రస్థానం, ఉద్యమానికి మూలం 2004లో జరిగిన సంఘటన నసీమ అనే బాలిక ఉదాహరణతో 2004 ఖమ్మం జిల్లా మధిరకు చెందిన నసీమా అని ముస్లిం కార్మికుడి కుటుంబానికి తీవ్ర గుండె జబ్బుతో బాధపడుతుంది ఆమె ఆపరేషన్కు 1,40,000 అవసరం కాక అప్పటి ప్రభుత్వం ముఖ్యమంత్రి సహాయ నిధి నుండి కేవలం 25 వేలు మంజూరు చేసింది. ప్రభుత్వంతో ఘర్షణ మిగిలిన నిధుల కోసం మందకృష్ణ మాదిగ అప్పటి ముఖ్యమంత్రి వైయస్ రాజశేఖర్ రెడ్డిని ఆశ్రయించారు, అయితే ఇలాంటి వాటికి నిధులు ఇస్తే మిగతావారు కూడా వస్తారని ప్రభుత్వం పై భారం పడుతుందని సీఎం నిరాకరించారు, దీనిపై స్పందించిన మందకృష్ణ మాదిగ పేద పిల్లల ప్రాణాల కంటే ప్రభుత్వానికి ఏది ఎక్కువ కాదని పోరాటానికి సిద్ధమయ్యారు. చిన్నారుల గుండె జబ్బుల చికిత్స కోసం భారీ ర్యాలీలు అరెస్టులు హైదరాబాదులో నిరసన మొదలై,పేద కుటుంబాల హృద్రోగ బాధిత పిల్లలను వారి తల్లిదండ్రులను ఏకం చేసి మందకృష్ణ మాదిగ 2004 ఆగస్టులో హైదరాబాదులో ఒక భారీ చారిత్రాత్మక ర్యాలీ నిర్వహించారు పోరాట తీవ్రత చిన్నారుల ప్రాణాలు కాపాడాలంటూ సచివాలయం ముట్టడికి ప్రయత్నించారు ఈ సమయంలో ఉధృత చోటు చేసుకుంది ఈ నిరసన కారణంగా అప్పట్లో మందకృష్ణ మాదిగను పోలీసులు అరెస్ట్ కూడా చేశారు ఈ ఆందోళన సమయంలో సరైన వైద్యం అందక కొందరు పిల్లలు మరణించడం తీవ్ర సంచలనం సృష్టించింది సాధించిన విజయాలు ప్రభుత్వం దిగొచ్చుడు మందకృష్ణ మాదిగ చేసిన నిరంతర వృత్తిడి ఆందోళన







పోరాట ఫలితంగా అప్పటి ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం దిగివచ్చి కీలక నిర్ణయం తీసుకుంది ఉచిత స్క్రీనింగ్ క్యాంపులు 2004 ఆగస్టులోనే రాష్ట్రవ్యాప్తంగా 24 ఉచిత గుండెజబ్బుల నిర్ధారణ క్యాంపులను ప్రభుత్వం ఏర్పాటు చేసింది వీటి ద్వారా సుమారు 5500 మందికి పైగా చిన్నారులకు గుండె జబ్బులు ఉన్నట్లు గుర్తించారు ఉచిత గుండె ఆపరేషన్లు కార్పోరేట్ ఆసుపత్రుల సహకారంతో వేలాదిమంది పేద పిల్లలకు ఉచితంగా గుండాపరేషన్లు చేసేలా ప్రభుత్వాన్ని ఒప్పించారు ఇదే రాజీవ్ ఆరోగ్యశ్రీ పథకానికి పునాది మందకృష్ణ మాదిగ చిన్నారుల గుండెజబ్బుల కోసం చేసిన ఈ సుదీర్ఘ పోరాటమే తదనంతర కాలంలో వైయస్సార్ ప్రభుత్వం ఉమ్మడి ఆంధ్రప్రదేశ్లో ప్రవేశపెట్టిన విప్లవాత్మక రాజీవ్ ఆరోగ్యశ్రీ ఉచిత వైద్య సేవల పథకం కు ప్రధాన పునాదిగా నిలిచింది. ఇదే పథకం స్ఫూర్తితో తర్వాత కాలంలో దేశవ్యాప్తంగా ప్రభుత్వం ఆయుష్మాన్ భారత్ పథకాన్ని తీసుకువచ్చింది. మందకృష్ణ మాదిగ కేవలం దళిత ఉద్యమ నేత గానే కాకుండా వికలాంగుల హక్కులు వృద్ధులు వితంతువుల పింఛన్ల పెంపు మరియు పేద పిల్లల ఉచిత గుండె వైద్యం కోసం పోరాడిన గొప్ప సామాజిక సంస్కర్త ఆయన చేసిన ఈ నిరంతర ప్రజాసేవను గుర్తిస్తూ భారత ప్రభుత్వం 2025లో ఆయనకు ప్రతిష్టాత్మక పద్మశ్రీ అవార్డు ప్రకటించి గౌరవించింది. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ సీనియర్ నాయకులు ఎంఎస్పి జిల్లా అధ్యక్షులు ఇసంపల్లి కృష్ణ మాదిగ. మిరియాల బాలకృష్ణ మాదిగ గద్దల నవీన్ మాదిగ కొమ్ము వెంకన్న మాదిగ (వంద ) కాళ్ల సతీష్ మాదిగ ఈతలపాటి సాయి కిరణ్ మాదిగ. యిసంపల్లి నాగేశ్వరరావు మాదిగ. సుప్పనపల్లి సాంబ మాదిగ. సంపల్లి కళ్యాణి మాదిగ. కుతంపల్లి సుజాత మాదిగ. మురికిపూడి వెంకన్న మాదిగ. తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

# ఆంధ్రాలో విలీనం చేసిన ఐదు పంచాయతీలను తెలంగాణకు అప్పగించాలి.

శ్రీ రాముడు ఇక్కడ భూములు అక్కడ.

పోలవరంతో భద్రాద్రి కి పెనుముప్పు

సీతారామ సీతమ్మధార ప్రాజెక్టుల ద్వారా జిల్లాకు సాగునీళ్ళు ఇవ్వాలి.

ఇసుక లారీల వల్ల దెబ్బ తిన్న రోడ్డును బాగు చేయాలి. -- సిపిఐ జిల్లా కార్యదర్శి ఎస్.కే. సాబీర్ పాషా



భద్రాద్రి కొత్తగూడెం జిల్లా పినపాక నియోజకవర్గం ఆగస్టు 07



ప్రతినిధి భూర్గంపాడు రాష్ట్ర విభజన సమయంలో అశాస్త్రీయంగా ఆంధ్రాలో కలిపిన 5 గ్రామపంచాయ తీలను తెలంగాణ తిరిగి ఇవ్వాలని సిపిఐ జిల్లా కార్యదర్శి ఎస్కె సాబీర్ పాషా అన్నారు. ప్రజా చైతన్య యాత్రలో భాగంగా రెండవ రోజు యాత్ర శుక్రవారం బూర్గంపాడు మండల పరిధిలోని సారపాక లో ప్రారంభమై భద్రాచలం మీదుగా దుమ్ముగూడెం చర్ల మండలాలను కలుపుకొని చర్ల మండల పరిధిలోని తిప్పాపురం గ్రామంలో ముగిసింది. ఈ ప్రజా చైతన్య యాత్రకు భద్రాచలం దుమ్ముగూడెం చర్ల మండలాలలో ఘన స్వాగతం లభించింది. ఈ సందర్భంగా నాయకులకు పూలమాలలు వేసి హారతులు పట్టి ఆహ్వానం పలికారు. భద్రాచలం పట్టణంలో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసిన నాయకులు తూర్పాక గ్రామంలో జయరామరెడ్డి స్మారక స్థూపానికి నరసాపురం గ్రామంలో రావులపల్లి నాగభూషణం స్మారక స్తూపానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఎర్రజెండాలతో దారి పొడవున సాగిన మోటార్ సైకిల్ ర్యాలీలు పాదయాత్రలు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. దారి పొడవునా అరుణ ప్రతాకాలను నాయకులు ఎగరవేశారు. ప్రజానాట్యమండలి ఆటపాట ఉత్సాహాన్ని కలిగించింది. ఈ సందర్భంగా జిల్లా కార్యదర్శి ఎస్కె సాబీర్ భాష మాట్లాడుతూ ప్రజల హక్కులు, అస్తిత్వం, గిరిజనుల భవిష్యత్తును కాపాడేందుకు రాష్ట్రవ్యాప్తంగా ఉద్యమాన్ని ఉధృతం చేస్తామని పాషా స్పష్టం చేశారు. భద్రాచలంలోని శ్రీ సీతారామచంద్రస్వామి ఆలయం తెలంగాణలో ఉండగా, దేవస్థానానికి చెందిన భూములు, ఆస్తులు ఆంధ్రప్రదేశ్‌లో ఉండడం చారిత్రకంగా, పరిపాలనా పరంగా, ఆధ్యాత్మికంగా సమంజసం కాదన్నారు. “రాముడు ఇక్కడ… భూములు అక్కడ” అనే విరుద్ధ పరిస్థితికి కేంద్ర, రెండు రాష్ట్ర ప్రభుత్వాలు వెంటనే ముగింపు పలకాలని కోరారు. సీతారామ, సీతమ్మదార ప్రాజెక్టులను ద్వారా జిల్లాకు సమృద్ధిగా సాగునీరు అందించి అ తర్వాత తరలించుకు పోవాలని చెప్పారు. అలాగే ఎన్నో ఏళ్లుగా నిరీక్షణలో ఉన్న ప్రగల్లపల్లి ఎత్తిపోతల పథకానికి వెంటనే నిధులు విడుదల చేసి పనులు ప్రారంభించాలని ప్రభుత్వాన్ని కోరారు. పోలవరం ప్రాజెక్టు భద్రాద్రి జిల్లా మనుగడకే పెను సవాలుగా మారిందని పాషా ఆందోళన వ్యక్తం చేశారు. బ్యాక్‌వాటర్ ప్రభావంతో గిరిజన గ్రామాలు, వ్యవసాయ భూములు, అడవులు, జీవనాధారాలు ప్రమాదంలో పడుతున్నాయని పేర్కొన్నారు. భద్రాద్రి ప్రజల ఆస్తులు, ప్రాణాలు, హక్కులను కాపాడేందుకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు తక్షణ చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ప్రతి వర్షాకాలంలో గోదావరి వరదలు భద్రాచలం పట్టణంతో పాటు అనేక గ్రామాలకు శాపంగా మారుతున్నాయని, అయినప్పటికీ శాశ్వత పరిష్కారంపై పాలకులు నిర్లక్ష్య ధోరణి అవలంబిస్తున్నారని విమర్శించారు. గోదావరి వరద ముంపు నుంచి ప్రజలను రక్షించేందుకు నదీ తీరంలో శాస్త్రీయ ప్రమాణాలతో బలమైన కరకట్టలు నిర్మించి శాశ్వత వరద నియంత్రణ ప్రణాళికను అమలు చేయాలని డిమాండ్ చేశారు. భద్రాచలం ఏరియా ఆసుపత్రిలో వైద్యుల కొరత తీవ్రంగా ఉన్నప్పటికీ ఖాళీల భర్తీపై ప్రభుత్వం స్పందించకపోవడం బాధాకరమన్నారు. జిల్లా ప్రజలకు మెరుగైన వైద్యం అందించేందుకు అన్ని స్పెషాలిటీల్లో వైద్యులను వెంటనే నియమించి అవసరమైన సదుపాయాలు కల్పించాలని కోరారు. తరతరాలుగా సాగు చేస్తున్న గిరిజన రైతులకు పోడు భూములపై పెండింగ్ హక్కు పట్టాలు వెంటనే ఇవ్వాలని, అటవీ హక్కుల చట్టాన్ని పూర్తిస్థాయిలో అమలు చేయాలని డిమాండ్ చేశారు. ఇసుక లారీల కారణంగా వాజేడు నుండి భద్రాచలం వరకు ఉన్న ప్రధాన రహదారి అధ్వాన్నంగా తయారైందని కాంట్రాక్టర్లు కోట్ల రూపాయలు సంపాదించుకుంటూ ఏజెన్సీ రహదారులను సర్వనాశనం చేస్తున్నారని వెంటనే రహదారికి మరమ్మత్తులు చేయించి ప్రజల ప్రాణాలను కాపాడాలని డిమాండ్ చేశారు.ఏజెన్సీ ప్రాంతాల్లో గిరిజనుల భూములు, సహజ వనరులు, రాజ్యాంగబద్ధ హక్కులను పరిరక్షించడం ప్రభుత్వాల బాధ్యత అని పేర్కొంటూ, ఏజెన్సీ ప్రాంత పరిరక్షణ కోసం సీపీఐ ఆధ్వర్యంలో ప్రజలతో కలిసి నిరంతర పోరాటాలు కొనసాగిస్తామని పాషా స్పష్టం చేశారు. మువ్వా వెంకటేశ్వర్లు అధ్యక్షతన ప్రారంభమైన రెండవ రోజు చైతన్య యాత్రలో సిపిఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ముత్యాల విశ్వనాథం కల్లూరు వెంకటేశ్వరరావు, మేయర్ మూడు గణేష్, జిల్లా కార్యవర్గ సభ్యులు పుల్లారెడ్డి, నరాటి ప్రసాద్, మున్నా లక్ష్మీకుమారి, చంద్రగిరి శ్రీనివాసరావు, కంచర్ల జమలయ్య యు రాహుల్ ఎస్ కే ఫహిం, ఎస్వీఎస్ నాయుడు పేరాల శ్రీనివాస్, మారేడి శివాజీ కిలిమి ఎల్లారెడ్డి, బొల్లోజు వేణు, అడ్డగర్ల తాతాజీ, నూపా పోతయ్య నూపా తిరుపతిరావు పాల్వంచ రామారావు సాధన పల్లి సతీష్ కంభం మెట్టు శ్రీనివాస్ వామన రావు కోడి రెక్కల రాజారావు కోటి ముత్యాలరావు తాటిపూడి రమేష్, అమరవాది శంకర్ తదితరులు పాల్గొన్నారు.

## ఇబ్రహీంపట్నం మండలంలోని ఎరువుల దుకాణాల ఆకస్మిక తనిఖీ



ఇబ్రహీంపట్నం ఆగస్టు 07జగిత్యాల జిల్లా ఇబ్రహీంపట్నం మండలం లోని పలు ఎరువుల విక్రయ కేంద్రాలను మండల వ్యవసాయ అధికారి రాజకుమార్ ఆకస్మికంగా తనిఖీ చేశారు ఈ సందర్భంగా ఎరువుల నిల్వలు ఈ-పోస్ స్టాక్ వివరాలు స్టాక్ రిజిస్టర్లు విక్రయ రికార్డులు లైసెన్సులు మరియు ఎంఆర్పీ ప్రకారం ఎరువుల విక్రయాలను పరిశీలించారు భాతిక నిల్వలు మరియు ఈ-పోస్ లో నమోదైన స్టాక్ వివరాలను సరిపోల్చి పరిశీలించారు రైతులకు నాణ్యమైన ఎరువులను మాత్రమే నీర్ణిత ధరలకు విక్రాయించాలని అలాగే ఎరువులను అధిక ధరలకు విక్రాయించడం కృతిమ కొరత సృష్టిచడం లేదా ఇతర అవకతవకలకు పాల్పడితే ఎరువుల నియంత్రణ ఉత్తర్వులు యఫ్ సివో ప్రకారం కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు



## చిన్న దగడలో డి-35 కాలువ ఎస్కేప్ సైఫన్ గేటు పరిశీలన
### రెండు రోజుల్లో మరమ్మతులు పూర్తి చేయాలని అధికారులకు సూచన



చిన్నంబావి ఆగస్టు07-:వనపర్తి జిల్లా చిన్నంబావి మండల పరిధిలోని చిన్న దగడ సమీపంలోని డి-35 కాలువ ఎస్కేప్ సైఫన్ గేటు విరిగిపోవడంతో సాగునీటి సరఫరాకు అంతరాయం ఏర్పడింది. విషయం తెలుసుకున్న కాంగ్రెస్ పార్టీ యువనేత కొత్త కళ్యాణ్ కుమార్ శుక్రవారం సంబంధిత జేఈ నాగ హర్షిత్ తో ఫోన్‌లో మాట్లాడి పరిస్థితిని వివరించారు. అనంతరం కొల్లాపూర్ నుంచి వెల్డర్‌ను పిలిపించి గేటు మరమ్మతులకు అవసరమైన ఎస్టిమేషన్ సిద్ధం చేసి, రెండు రోజుల్లోపు పనులు పూర్తి చేయాలని అధికారులను కోరారు.ఈ సందర్భంగా కొత్త కళ్యాణ్ కుమార్ మాట్లాడుతూ, వర్షాల ప్రభావంతో రైతులు ఇప్పటికే అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని, అధికారులు నిర్లక్ష్యం చేయకుండా తక్షణ చర్యలు తీసుకుని రైతులకు సాగునీరు నిరాటంకంగా అందేలా చూడాలని అన్నారు. రైతుల సమస్యల పరిష్కారానికి కాంగ్రెస్ పార్టీ ఎల్లప్పుడూ ముందుంటుందని, “జై జవాన్ -- జై కిసాన్” సిద్ధాంతంతో రైతు సంక్షేమమే లక్ష్యంగా పనిచేస్తున్నామని పేర్కొన్నారు.అనంతరం లస్కర్లు సాయిరాం, శ్రీను, తిరుపతయ్యలతో కలిసి కొత్త కళ్యాణ్ కుమార్ కాలువ వెంబడి పరిశీలించారు. గేటు దెబ్బతిన్న ప్రాంతాన్ని పరిశీలించి, మరమ్మతు పనులను వేగవంతం చేసి రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా చర్యలు చేపట్టాలని సంబంధిత అధికారులకు సూచించారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు చంద్రశేఖర్, యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షుడు గంగారి శ్రీను, మండల ప్రధాన కార్యదర్శులు సుధాకర్ నాయుడు, శ్రీను, వెల్టూరు మాజీ సర్పంచ్ మద్దిలేటి, వెంకట్రావు, ఉమేష్ నాయుడు,బిక్కిం మాజీ సర్పంచ్ కురుమూర్తి,హోటల్ రాముడు,మద్దిలేటి జయరాం, రవి,మాజీ సర్పంచ్ నరసింహ గౌడ్,బాలకృష్ణ, అమ్మాయిపల్లి కిరణ్ గౌడ్, స్థానిక రైతులు తదితరులు పాల్గొన్నారు.

## 60 గజల బాధితులకు సంఘీభావం తెలిపిన మాజీ జెడ్పిటిసి కాలే శ్రీకాంత్

ఎమ్మెల్యే యాదయ్య తో మాట్లాడి బాధితులకు న్యాయం చేస్తామని హామీ ఇచ్చారు

43వ రోజుకు చేరిన రిలే నిరాహార దీక్ష






చేవెళ్ల నియోజకవర్గం ఆగస్టు )మొయినాబాద్ : మొయినాబాద్ మున్సిపాలిటీ హిమాయత్‌నగర్ పరిధిలోని సర్వే నెం.151లో 2007లో కాంగ్రెస్ ప్రభుత్వం కేటాయించిన 60 గజాల ఇంటి స్థలాల పట్టాలను 290 మందికి మంజూరు చేశారు. అప్పటి నుండి ఇప్పటివరకు లబ్ధిదారులకు పొజిషన్ ఇవ్వలేదు. మాకు కేటాయించిన స్థలాన్నికి పొజిషన్ ఇవ్వాలని డిమాండ్ చేస్తూ చేపట్టిన రిలే నిరాహార దీక్ష 43వ రోజుకు చేరుకుంది. శుక్రవారం రోజు రిలే నిరాహార దీక్షలో మాజీ జడ్పిటిసి కాలే శ్రీకాంత్, మాజీ సర్పంచ్ మల్లేష్ యాదవ్, రవి యాదవ్, విక్రం రెడ్డి, పాల్గొని సంఘీభావం తెలిపారు. అనంతరం కాలే శ్రీకాంత్ మాట్లాడుతూ 60 గజల బాధితులకు 290 మంది కుటుంబాల సమస్యను చేవెళ్ల నియోజకవర్గం ఎమ్మెల్యే కాలే యాదయ్య, మరియు సీఎం రేవంత్ రెడ్డి దృష్టికి తీసుకెళ్లి 60 గజల బాధిత కుటుంబాలకు 60 గజాల స్థలం ఇప్పిస్తానని మాజీ జెడ్పిటిసి కాలే శ్రీకాంత్ హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ యువజన సంఘం అధ్యక్షుడు కట్టమిది శ్రీను, మౌలానా అబ్దుల్ కలాం ఆజాద్ యువజన సంఘం అధ్యక్షుడు కరీమ్, శాంతి యువజన సంఘం అధ్యక్షుడు కుమ్మరి విట్టల్, సేవాలాల్ యువజన సంఘం అధ్యక్షుడు గోపాల్ నాయక్, మాజీ వార్డ్ మెంబర్ వజీర్, 4వ వార్డ్ కౌన్సిలర్ శాబాద్ కిషన్, పల్లగోల్ల అశోక్ యాదవ్, రెడ్డి పల్లి సుమన్, దర్గుపల్లి రాజేందర్, శాబాద్ ప్రవీణ్, కాళిదాసు చారి, శాబాద్ నాగరాజు, ఫయుమ్, మాల స్వామి, రజాక్, మాల కన్నా, పాండు, కట్టమిది మల్లేష్, కట్టమిది రత్నం, బైండ్ల యాదయ్య, శాబాద్ మహేష్, కంజర్ల సామెల్, ప్రసాద్, రాజేందర్, హిమాయత్ నగర్ మహిళలు తదితరులు పాల్గొన్నారు.

## రేపు ప్రపంచ ఆదివాసి దినోత్సవాన్ని రాష్ట్ర వ్యాప్తంగా నిర్వహించాలి.

ఆదివాసి తుడుం దెబ్బ రాష్ట్ర కార్యదర్శి సోయం చిన్నయ్య పిలుపు.



బెజ్జూరు, ఆగస్టు 7 : ప్రపంచ ఆదివాసి దినోత్సవాన్ని పురస్కరించుకొని ఆగస్టు 9న తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా అన్ని జిల్లాలలో, అన్ని నియోజకవర్గాలు, మండలాలు, ఆదివాసి గ్రామాలు, తండాలు, గూడెల్లో వేడుకలను ఘనంగా నిర్వహించాలని ఆదివాసి తుడుందెబ్బ రాష్ట్ర కార్యదర్శి సోయం చిన్నయ్య పిలుపునిచ్చారు.బెజ్జూరు మండలం సులుగుపల్లి గ్రామానికి చెందిన సోయం చిన్నయ్య గురువారం విడుదల చేసిన ప్రకటనలో మాట్లాడుతూ, ప్రపంచ ఆదివాసి దినోత్సవం ఆదివాసీల చరిత్ర, సంస్కృతి, సంప్రదాయాలు, ఆత్మగౌరవం, హక్కులను చాటిచెప్పే విశిష్టమైన రోజు అని పేర్కొన్నారు. ఈ సందర్భంగా ప్రతి గ్రామంలో ఆదివాసి జెండా ఆవిష్కరణ, ర్యాలీలు, సాంస్కృతిక కార్యక్రమాలు, సభలు, యువజన సమావేశాలు నిర్వహించి వేడుకలను విజయవంతం చేయాలని కోరారు. ఆదివాసి యువత, విద్యార్థులు, మహిళలు, ప్రజాప్రతినిధులు, సామాజిక సంఘాల నాయకులు పెద్ద సంఖ్యలో పాల్గొని కార్యక్రమాలను విజయవంతం చేయాలని ఆయన విజ్ఞప్తి చేశారు. ఆదివాసీల ఐక్యతను బలోపేతం చేస్తూ రాజ్యాంగబద్ధ హక్కుల పరిరక్షణకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని ఈ సందర్భంగా ఆయన పిలుపునిచ్చారు.

## నడిమిదొడ్డి అంగన్‌వాడీ కేంద్రంలో ఘనంగా తల్లిపాల వారోత్సవాలు



నార్పల ఆగస్టు 07 : నార్పల ప్రాజెక్ట్ నాయనపల్లి సెక్టార్ పరిధిలోని నడిమిదొడ్డి-2 అంగన్‌వాడీ కేంద్రంలో తల్లిపాల వారోత్సవాల కార్యక్రమం ఎంతో ఘనంగా నిర్వహించబడింది.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన సిడిపిఓ భారతి మాట్లాడుతూ..తల్లిపాల ప్రాముఖ్యతను తల్లులకు వివరించారు.బిడ్డ పుట్టిన అరగంట లోపే ముర్రుపాలు ఇవ్వాలని,ఆ పాల ద్వారా బిడ్డకు రోగ నిరోధక శక్తి పెరిగి వ్యాధుల బారిన పడకుండా రక్షణ లభిస్తుందని ఆమె స్పష్టం చేశారు.అలాగే బిడ్డకు ఆరు నెలలు నిండే వరకు కేవలం తల్లిపాలు మాత్రమే ఇవ్వాలని,ఏడవ నెల నుండి తల్లిపాలతో పాటు అనుబంధ ఆహారం మొదలుపెట్టి,రెండు సంవత్సరాలు పూర్తయ్యేంత వరకు తల్లిపాలు కొనసాగించాలని సూచించారు.తల్లిపాలు ఇవ్వడం వల్ల శిశువుకు సహజ పోషణ,సంపూర్ణ రక్షణ లభించడంతో పాటు మెదడు వికాసం,మేధోశక్తి పెరుగుతాయని,అలాగే తల్లి శిశువుల మధ్య అనుబంధం బలపడటంతో పాటు మెరుగైన జీర్ణక్రియ కలిగి కుటుంబానికి ఆర్థిక పొదుపు కూడా చేకూరుతుందని కార్యక్రమంలో పాల్గొన్న గర్భవతులు,బాలింతలకు మరియు తల్లులకు వివరించారు.ఈ సదస్సులో సూపర్వైజర్ సునాలిని,కోఆర్డినేటర్ లావణ్య,అంగన్‌వాడీ కార్యకర్తలు శ్రీదేవి,కళావతి,రామాంజినమ్మ,సెక్టార్ అంగన్‌వాడీ కార్యకర్తలు మరియు లబ్ధిదారులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## నార్పల మండలంలో ముగిసిన "రైతన్న మీకోసం" అవగాహన సదస్సులు



నార్పల,ఆగస్టు 07: నార్పల మండలంలోని అన్ని రైతు సేవా కేంద్రాలలో వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో "రైతన్న మీకోసం" అవగాహన కార్యక్రమం ఘనంగా నిర్వహించారు.ప్రస్తుత వాతావరణ మార్పుల నేపథ్యంలో రైతులకు దిశానిర్దేశం చేయడమే లక్ష్యంగా ఏర్పాటు చేసిన ఈ సదస్సులో వ్యవసాయ అధికారులు పాల్గొని ఎల్‌నీనో ప్రభావం, మారుతున్న వాతావరణ పరిస్థితులు మరియు పంటలపై వాటి ప్రభావం గురించి రైతులకు సమగ్రంగా వివరించారు.ముఖ్యంగా వర్షాభావ పరిస్థితులను అధిగమించడానికి ప్రస్తుత వాతావరణ పరిస్థితులను దృష్టిలో ఉంచుకుని తక్కువ నీటితో పండే పంటల ఎంపిక,సరైన విత్తే సమయం,పొలాల్లో తేమ సంరక్షణ చర్యలు,నీటి వినియోగంలో పొదుపు,సమగ్ర పంట నిర్వహణ పద్ధతులు మరియు శాస్త్రీయ సాగు విధానాలపై రైతులకు పూర్తి అవగాహన కల్పించారు.రైతులు ఎప్పటికప్పుడు వాతావరణ సూచనలను గమనిస్తూ వ్యవసాయ శాఖ అందించే సాంకేతిక సూచనలను తప్పనిసరిగా పాటించాలని అధికారులు కోరారు.ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి శ్రీ సి.చన్న వీరస్వామి,ఉద్యాన శాఖ అధికారి శ్రీ నెట్టికంటయ్య,వ్యవసాయ విస్తరణ అధికారి శ్రీ ప్రసాద్ మరియు సంబంధిత రైతు సేవా కేంద్రాల సిబ్బంది పాల్గొని రైతులకు అవసరమైన సాంకేతిక సలహాలను అందించారు.

## ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడిని కలిసిన ద్విసభ్య కమిటీ సభ్యులు ఆలం నరసానాయుడు



అమరావతి : ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడిని ద్విసభ్య కమిటీ సభ్యులు,మాజీ రాష్ట్ర అధికార ప్రతినిధి ఆలం నరసానాయుడు మర్యాదపూర్వకంగా కలిశారు.వెలగపూడి సచివాలయంలో జరిగిన ఈ సమావేశంలో పలు కీలక అంశాలపై చర్చించారు.ఈ సందర్భంగా ఆలం నరసానాయుడు మాట్లాడుతూ.. రాష్ట్ర ప్రగతి, ప్రజల సమస్యలతో పాటు పలు ముఖ్యమైన విషయాలను ముఖ్యమంత్రి దృష్టికి తీసుకెళ్లినట్లు తెలిపారు.తాము ప్రస్తావించిన అంశాలపై ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఎంతో సానుకూలంగా స్పందించారని ఆయన హర్షం వ్యక్తం చేశారు.ప్రజా సమస్యల పరిష్కారానికి,రాష్ట్ర అభివృద్ధికి ముఖ్యమంత్రి చూపిస్తున్న చొరవ అభినందనీయమని కొనియాడారు.

## ఆరోగ్యశ్రీ సాధన దినోత్సవాన్ని ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహణ



చిన్నంబావి జులై 07 -:వనపర్తి జిల్లా చిన్నంబావి మండల కేంద్రంలోని పేదల ప్రాణదాత, ఆరోగ్యశ్రీ స్ఫూర్తి ప్రదాత పద్మశ్రీ మందకృష్ణ మాదిగ నాయకత్వంలో సాధించిన "ఆరోగ్యశ్రీ పథకం" స్ఫూర్తితో ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో ఈ రోజు చిన్నంబావి మండల కేంద్రంలో "ఆరోగ్యశ్రీ సాధన దినోత్సవం" ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమంలో భాగంగా మండల కేంద్రంలోని డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ మరియు మహాత్మ జ్యోతిరావు పూలే మహనీయుల విగ్రహాలకు పూలమాలవేసి ఈ కార్యక్రమం ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా ఎమ్మార్పీఎస్ మండల ఇంచార్జ్ దేవని రమేష్ మాదిగ మాట్లాడుతూ, పేద కుటుంబాలకు చెందిన చిన్నారుల గుండెజబ్బుల ఉచిత చికిత్స కోసం పద్మశ్రీ మందకృష్ణ మాదిగ చేసిన పోరాటం ఫలితమే ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ సామాజిక ఆరోగ్య చరిత్రలో ఒక మైలురాయిగా నిలిచిందన్నారు. 2004 సంవత్సరంలో ఖమ్మం జిల్లా మధిరకు చెందిన నసీమ అనే చిన్నారి కోసం మొదలైన ఈ ఉద్యమం, హైదరాబాద్‌లో భారీ ర్యాలీలు, సచివాలయ ముట్టడి, అరెస్టుల ద్వారా ప్రభుత్వంపై ఒత్తిడి తెచ్చి ఆరోగ్యశ్రీ పథకాన్ని సాధించిందని గుర్తు చేశారు. ఆ ఉద్యమ ఫలితంగానే నేడు రాజీవ్ ఆరోగ్యశ్రీ, ఆయుష్మాన్ భారత్ వంటి జాతీయ స్థాయి వైద్య పథకాలు పేదలకు అందుతున్నాయని తెలిపారు. పేదల ఆరోగ్య హక్కు కోసం జీవితాన్ని అంకితం చేసిన పద్మశ్రీ మందకృష్ణ మాదిగ గారికి శతకోటి వందనాలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా ఎమ్మార్పీఎస్ సీనియర్ నాయకులు సులిగిరి శ్రీనివాస్ మాదిగ, మాజీ సర్పంచ్ పసుపుల రంజిత్ కుమార్ మాదిగ, వై స్వామి మాదిగ, చారకొండ బాబు మాదిగ, బోరెల్లి జయరాం మాదిగ, డి ఎన్ కృష్ణ మాదిగ, బోరెల్లి రాము మాదిగ, డి ఎన్ సహదేవ్ మాదిగ, కేతపాగ శివకృష్ణ మాదిగ, కాకనూరి కృష్ణ మాదిగ, వై.తిరుపతయ్య మాదిగ, పానుగంటి శ్రీనివాస్ మాదిగ, తదితరులు పాల్గొన్నారు.

## బీజేపీ పాలనలో ప్రజల అవస్థలు

## మోడీని గద్దె దింపే వరకు సిపిఐ పోరు

## సిపిఐ సీనియర్ నాయకులు, మాజీ ఎమ్మెల్యే చాడ వెంకటరెడ్డి



హనుమకొండ జిల్లా/భీమదేవరపల్లి మండలం ప్రతినిధి: బుగ్గ సుధీర్ కుమార్, ఆగస్టు 0దేశంలోని ప్రజా సమస్యల పరిష్కారం కోసం సిపిఐ ప్రచార జాత పాదయాత్ర నిర్వహిస్తుందని, బీజేపీ ప్రజా వ్యతిరేక విధానాలే దాని పతనానికి దారి తీస్తుందని, దేశంలో మార్పు కోసం సిపిఐ పోరాటం సాగిస్తోందని సిపిఐ సీనియర్ నాయకులు, మాజీ ఎమ్మెల్యే చాడ వెంకటరెడ్డి అన్నారు. శుక్రవారం సిపిఐ ప్రచార జాత పాదయాత్ర 2వ రోజు ముల్కనూర్ లో ప్రచార జాత పాదయాత్ర సహకార బ్యాంకు నుండి కొత్తపల్లి వరకు ఉత్సాహపూరితంగా సాగింది. ఈ యాత్రకు ముఖ్య అతిథిగా హాజరైన సిపిఐ సీనియర్ నాయకులు, మాజీ ఎమ్మెల్యే చాడ వెంకటరెడ్డి అంబేద్కర్ విగ్రహంకు పూల మాల వేసి నివాళులర్పించారు. అనంతరం అంబేద్కర్ సెంటర్ లో సిపిఐ రాష్ట్ర సమితి సభ్యులు ఆదరి శ్రీనివాస్ అధ్యక్షతన జరిగిన సభలో చాడ వెంకటరెడ్డి మాట్లాడుతూ దేశంలో బిజెపి ప్రజా వ్యతిరేక పాలన కొనసాగిస్తుందని ఆరోపించారు. బీజేపీ 12 ఏళ్ల పాలనలో ప్రజలకు ఉపయోగకరమైన ఒక మంచి పని అయిందా అని ప్రశ్నించారు. బీజేపీ ప్రభుత్వం రాజ్యాంగ స్ఫూర్తిని క్రమబద్ధంగా దెబ్బతీస్తుందని అన్నారు. దేశంలో ప్రభుత్వ రంగ సంస్థలను నిర్వీర్యం చేసిందని, సాధారణ పౌరులను తీవ్ర ఇబ్బందుల్లోకి నెట్టిందని, రైతాంగాన్ని పూర్తిగా విస్మరించిందని, స్వామినాథన్ కమిషన్ సిఫారసుల ప్రకారం కనీస మద్దతు ధరకు చట్టబద్ధమైన హామీ ఇవ్వడంలో విఫలమయ్యారని, రైతు సంక్షేమాన్ని దెబ్బతీశారని అన్నారు. సహజ వనరులను కార్పొరేట్ మిత్రులు అదానీ, అంబానీ లకు కట్టబెట్టడానికి కుట్రలు జరుగుతున్నాయన్నారు. వీటికి వ్యతిరేకంగా కేంద్రంలోని బిజెపి ప్రజా వ్యతిరేక విధానాన్ని నిరసిస్తూ దేశంలో నిత్యావసర వస్తువుల ధరల పెరుగుదలను తక్షణమే అరికట్టాలని, కాజీపేట రైల్వే కోచ్ ఫ్యాక్టరీలో స్థానికులకు ఉద్యోగ అవకాశాలు కల్పించాలని, విద్య, ఆరోగ్యం ప్రజలకు అందుబాటులోకి తేవాలని, పంటలకు కనీస మద్దతు ధరకు చట్టబద్ధత కల్పించాలని, ప్రతి యువకుడికి ఉద్యోగం కల్పించాలని, మహిళా రిజర్వేషన్ తక్షణం అమలు చేయాలని, కార్మికుల హక్కులను పరిరక్షిస్తూ కొత్తగా తెచ్చిన లేబర్ కోడ్ లను రద్దు చేయాలని, బ్యాలెట్ పేపర్ పద్ధతిలో ఎన్నికలను పునరుద్ధరించి ప్రజాస్వామ్యాన్ని పరిరక్షించాలని, దళితులపై, మహిళలపై అకృత్యాలను, దాడులను నిలిపివేయాలని, ప్రజా సమస్యల పరిష్కారంకై ఆగస్టు 6 నుండి దేశవ్యాప్తంగా సిపిఐ పాదయాత్రలు వివిధ జిల్లాలు, గ్రామీణ ప్రాంతాలు, పట్టణాల గుండా సాగుతూ అట్టడుగు వర్గాల ప్రజలతో ప్రత్యక్షంగా మమేకమై సెప్టెంబర్ 1వ తేదీన ఢిల్లీలో దేశంలో మార్పు కోసం మహా ర్యాలీతో ముగుస్తుందని తెలిపారు. ఈ సందర్భంగా జరిగే సిపిఐ పోరు ప్రచార జాత పాదయాత్రలో ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొని జయప్రదం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో సిపిఐ హనుమకొండ జిల్లా కార్యదర్శి కర్రె బిక్షపతి, రాష్ట్ర కార్యవర్గ సభ్యురాలు నేదునూరి జ్యోతి, రాష్ట్ర సమితి సభ్యులు ఆదరి శ్రీనివాస్, మంద సదాలక్ష్మి, జిల్లా సహాయ కార్యదర్శులు తోట బిక్షపతి, మద్దెల ఎల్లేష్, జిల్లా నాయకులు ఉట్కూరి రాములు, ఎన్ ఎ స్టాలిన్, కర్రె లక్ష్మణ్, మునిగాల బిక్షపతి, కొట్టెపాక రవి, మాలోతు శంకర్, శనిగరపు రాజ్ కుమార్, రాసమల్ల దీనా, గుంటి రాజేందర్, బీమదేవరపల్లి మండల కార్యదర్శి అదరి రమేష్, మండల నాయకులు కొంగల రామచంద్ర రెడ్డి, కంవంపల్లి కిషన్, రాగుల చంద్రయ్య, చిలక శ్రీను, నిమ్మల మనోహర్, మాలోతు మంగ, మమత, కుడి స్వామి తదితరులు పాల్గొన్నారు.

# ప్రత్యామ్నాయ పంటల సాగుతో నే రైతులకు భరోసా

-రాష్ట్ర నీటిపారుదల శాఖమంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి....

-వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మ ల నాగేశ్వరరావు.....

-ఎక్సైజ్, పర్యాటక,సాంస్కృతిక, యువజన సేవల శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు.....



నారాయణపేట జిల్లా-- ప్రతినిధి, 07(శ్రీ) వర్షాభావ పరిస్థితులను దృష్టిలో ఉంచుకుని వరి సాగునుమరింత విస్తరించవద్దు. ఆగస్టు15 నుంచి 1.05 కోట్ల కుటుంబాలకు తెలంగాణ స్మార్ట్ రేషన్ కార్డుల పంపి ణీ. గత ప్రభుత్వంలో కొత్త రేషన్ కార్డులు ఇవ్వలేదు...ప్రస్తుతం16 లక్షల కు పైగా కొత్త కార్డుల మంజూరు.మండల ప్రజావాణిని ప్రతి వారం తప్పనిసరిగా నిర్వహించి ప్రజల సమస్యలను స్థానికంగానే పరిష్కరించాలి.వన మహోత్సవం, చేయూత పెన్షన్లు,యూనిఫాం కు ట్టు పనులను నిర్దేశిత గడువులో పూర్తి చేయాలి.జిల్లా కలెక్టర్లతో వీ డియో కాన్ఫరెన్స్ నిర్వహించిన రాష్ట్ర మంత్రులు,రాష్ట్ర ప్రధానకా ర్యదర్శి.రాష్ట్రంలో రానున్న రోజు ల్లో



వర్షపాతం తక్కువగా ఉండే అవకాశాలు ఉన్నందున రైతుల ను నీటి అవసరం అధికంగా ఉం డే వరి సాగుకు బదులుగాప్రత్యా మ్నాయ పంటల సాగు వైపు మ ళ్లించాలని రాష్ట్ర నీటి పారుదల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి జిల్లా కలెక్టర్లను ఆదేశించారు.శుక్రవారం హైదరాబాద్ నుంచిరా ష్ట్ర నీటిపారుదల శాఖ మంత్రి ఉ త్తమ్ కుమార్ రెడ్డి, వ్యవ సాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వర రావు, ఎక్సైజ్, పర్యాటక, సాం స్కృతిక, యువజన సేవల శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు,రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి సంజ య్ జాజు జిల్లా కలెక్టర్ల తో వీడి యో కాన్ఫరెన్స్ నిర్వహించారు. సీజనల్ పరిస్థితులు, వ్యవసా యం, మండల ప్రజావాణి, వన మహోత్సవం, రేషన్ కార్డుల పం పిణీ, చేయూత పెన్షన్లు, పాఠశా ల యూనిఫాంల కుట్టు పనుల పురోగతిని సమీక్షించారు. ఈ వీడియో కాన్ఫరెన్స్ లో కలెక్టరేట్ లోని వీడియో కాన్ఫరెన్స్ హాలు నుండి జిల్లా కలెక్టర్ ప్రియాంక, అ దనపు కలెక్టర్ రెవెన్యూ శ్రీను తో కలసి హాజరయ్యారు. ఈ సంద ర్భంగా రాష్ట్ర నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి మా ట్లాడుతూ... భారత వాతావరణ శాఖ (ఐ ఎం డీ) అంచనాల ప్రకా రం రానున్న నెలల్లో వర్షపాతం త గ్గే అవకాశం ఉన్నందున రైతులు వరివంటి అధిక నీటి అవసరము న్న పంటల సాగునువిస్తరించకుం డా ప్రత్యామ్నాయ పంటలను సా గు చేసేలా విస్తృత అవగాహన కార్య క్రమాలు నిర్వహించాలని సూచించారు. ప్రస్తుతం కురుస్తు న్న వర్షాలను చూసి రైతులు వరి సాగును పెంచే అవకాశం ఉంద ని, అలాంటి పరిస్థితి భవిష్యత్తు లో రైతులకు నష్టాన్ని కలిగించే అవకాశం ఉన్నందున ప్రతి రైతు కు స్పష్టమైనసందేశం చేరేలా వ్య వసాయ అధికారులు పనిచేయా లని ఆదేశించారు .ప్రస్తుతం సాగు నీటి విడుదల పై ఎలాంటి నిర్ణ యం తీసుకోలేదని, మరో 15 రో జుల పాటు అన్ని ప్రధాన ప్రాజెక్టు ల నీటి మట్టాలను సమీక్షించిన అనంతరం పరిస్థితులకు అనుగు ణంగా సాగునీటి విడుదలపై నిర్ణ యం తీసుకుంటామనితెలిపారు. కృష్ణా, గోదావరి నదీ పరివాహక ప్రాంతాల్లో కి వస్తున్న నీటి ప్రవా హాలను బట్టి అందుబాటులో ఉ న్న ప్రతి జల వనరులను నింపేం దు కు ప్రభుత్వం చర్యలు తీసు కుంటోందన్నారు.అన్ని నీటిపారు దల ప్రాజెక్టుల నీటి నిల్వలను ఎ ప్పటికప్పుడు పర్యవేక్షించాలని అధికారులను ఆదేశించారు. రా ష్ట్ర ప్రభుత్వం పేదల సంక్షేమానికి అత్యంత ప్రాధాన్యత ఇస్తోందని మంత్రి తెలిపారు. గత ప్రభుత్వ హయాం లో కొత్త రేషన్ కార్డుల జారీ జరగలేదని, ప్రస్తుతం తెలం గాణ ప్రభుత్వం పేద కుటుంబాల సంక్షేమాన్ని దృష్టిలో ఉంచుకుని 16లక్షలకు పైగా కొత్త రేషన్ కార్డు లను మంజూరు చేసిందనిచెప్పా రు. రాష్ట్రంలోని1.05 కోట్ల రేషన్ కార్డు లబ్ధిదారులందరికీ ఆగస్టు 15వ తేదీ నుంచి తెలంగాణ స్మా ర్ట్ రేషన్ కార్డుల ను పంపిణీ చే యనున్నట్లు తెలిపారు. జిల్లాల్లో స్మార్ట్ రేషన్ కార్డుల పంపిణీని ప కడ్బందీగా నిర్వహించి అర్హులైన ప్రతి కుటుంబానికి సకాలం లో అందేలా అన్ని ఏర్పాట్లు చేయా లని జిల్లా కలెక్టర్లను ఆదేశించా రు.వ్యవసాయ శాఖ మంత్రి తు మ్మల నాగేశ్వరరావు మాట్లాడు తూ...ప్రతి జిల్లాలో పంటల వైవి ధ్యీకరణ కార్యాచరణ ప్రణాళిక ను యథవిధిగా అమలు చేయా లని ఆదేశించారు.ప్రత్యామ్నాయ పంటలకు అవసరమైన అన్ని ర కాల విత్తనాలను రైతులకు ముం దుగానే అందుబాటులో ఉంచాల ని సూచించారు. రాష్ట్రంలో ఇప్ప టి వరకు 99,81,167 ఎకరాల్లో వివిధ పంటల సాగు జరిగిందని తెలిపారు. స్థానిక ప్రజాప్రతినిధు ల సహకారంతో రైతులనుప్రత్యా మ్నాయ పంటల సాగు వైపు మ ళ్లించేందుకు విస్తృత ప్రచారం ని ర్వహించాలని సూచించారు.ఆగ స్టు 15 తర్వాత వర్షపాతంమరిం త తగ్గే అవ కాశమున్నందున ప్ర తి జిల్లాలో సాగునీటి సలహా స మావేశాలు నిర్వహించి నీటి ల భ్యత ఆధారంగా సాగు ప్రణాళిక రూపొందించాలని సూచించారు. అంతర్జాతీయ పరిస్థితుల ప్రభా వంతో భవిష్యత్తులో విద్యుత్ స రఫరా పైనా ప్రభావం ఉండే అవ కాశమున్నందున నీటి వినియో గంలో అప్రమత్తంగా ఉండాలని, వరి సాగును మరింత పెంచవద్ద నిస్పష్టం చేశారు.ప్రస్తుతంరాష్ట్రం లో సుమారు 35 లక్షల ఎకరాల్లో వరి సాగు జరిగిందని, అది మ రింత పెరగకుండాప్రత్యామ్నాయ పంటలను ప్రోత్సహించాలని ఆ దేశించారు.కంది,పెసర,మినుము లు తదితర పప్పుధాన్యాల విత్త నాలను సమృద్ధిగా నిల్వ ఉంచా మని, ఇప్పటికే రైతులకు పంపిణీ ప్రారంభించామని తెలిపారు. రా ష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి సంజయ్ జాజు మాట్లాడుతూ.. నిపుణుల అంచనాల ప్రకారం వ చ్చే నెల నుంచి ఎల్‌నినో ప్రభావం తీవ్రంగా ఉండే అవకాశమున్నం దున కంటింజెన్సీ ప్రణాళికలు, పంటల వైవిధ్యీకరణ కార్యక్రమా లను మరింత వేగవంతం చేయా లని ఆదేశించారు. వరి సాగులో కనీసం50 శాతం విస్తీర్ణాన్నిప్రత్యా మ్నాయ పంటల వైపు మళ్లించే లక్ష్యంతో పనిచేయాలని సూచిం చారు. రాష్ట్రవ్యాప్తం గా కనీసం 15 లక్షల ఎకరాల్లో ఆయిల్ పా మ్,పప్పుధాన్యాలు, కూరగాయ లు, కంది, అలసందలు,పొద్దు తి రుగుడు,చిరుధాన్యాలు తదితర పంటలను ప్రోత్సహించాలనితెలి పారు. ఇందుకు ప్రజాప్రతినిధుల సంపూర్ణ సహకారం అధికారుల కు ఉంటుందని పేర్కొన్నారు. వ నమహోత్సవం కింద నిర్దేశించిన లక్ష్యాలను పూర్తిచేసి నాటిన ప్ర తి మొక్కను సంరక్షించేలా చర్య లు చేపట్టాలని సూచించారు. వీ బీజీఆర్‌ఏఎంజీ కార్యక్రమం లో భాగంగా ఈ కాలంలో సాధ్యమై నంత ఎక్కువ సంఖ్య లో ఫాం పాండ్స్, ఇంకుడు గుంతలను ని ర్మించాలని ఆదేశించారు.ఆగస్టు 15 నుంచి 1.05 కోట్ల స్మార్ట్ రేష న్ కార్డుల పంపిణీ కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించాల ని, కొత్త చేయూత పెన్షన్ల అర్హుల జాబితాను ప్రభుత్వ మార్గదర్శ కాల ప్రకారం సిద్ధం చేసి వచ్చే నె ల నుంచి పెన్షన్లు అందేలా చర్య లు తీసుకోవాలని సూచించారు. ఈ వీడియో కాన్ఫరెన్స్‌లో అదన పు కలెక్టర్ రెవిన్యూ శ్రీను,సంబం ధిత శాఖల జిల్లా అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## సహకార సంఘం నిధులు గోల్ మాల్ చేసిన నెల్లిపాక సొసైటీ చైర్మన్ ను పదవి నుంచి తొలగించాలి

కొల్లగొట్టిన సొమ్మును వెంటనే రికవరీ చేయాలి. స్థానిక ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు స్పందించాలి.

అధికారులపై ఒత్తిడి తెస్తున్న అధికార పార్టీ--బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు కోడి అమరేందర్ యాదవ్




భద్రాద్రి కొత్తగూడెం జిల్లా పినపాక నియోజకవర్గం ఆగస్టు 07 ఆర్ టీ ఐ ఎక్స్ ప్రెస్ న్యూస్ ప్రతినిధి అశ్వాపురం. నెల్లిపాక సహకార పరపతి సంఘం చైర్మన్ తుక్కాని మధుసూదన్ రెడ్డి ని చైర్మన్ పదవి నుంచి తొలగించాలని, కొల్లగొట్టిన రైతుల సొమ్మును వెంటనే రికవరీ చేయాలని, ఈ విషయంపై స్థానిక పినపాక శాసనసభ్యులు పాయం వెంకటేశ్వర్లు స్పందించాలని బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు కోడి అమరేందర్ అన్నారు.మండల కేంద్రంలోని తెలంగాణ భవన్ లో వారు పాత్రికేయులతో మాట్లాడుతూ 2021-2022 లో జరిగిన ఆడిట్ సందర్భంగా సంఘం లోని సుమారు 20 లక్షల రూపాయలు సంఘ చైర్మెన్,కార్యదర్శి జమా ఖర్చులు చూపలేదని,మరి ఆ రైతుల సొమ్ము ఎవరి జేబులో ఉందని,4 సంవత్సరముల సుదీర్ఘ విచారణ అనంతరం అధికారులు సర్ చార్జ్ నోటీసులు జారీ చేశారని,తక్షణమే ఆ సొమ్మును అధికారులు తెలియచేసినట్టు 18 శాతం వడ్డీ తో సహా రికవరీ చేయాలన్నారు.రైతుల సొమ్ము కాజేసిన సంఘ చైర్మెన్ ను వెంటనే విధులనుండి తొలగించాలని ఆయన అధికారులను డిమాండ్ చేశారు.ఒక్క సంవత్సరం లోనే 20 లక్షల రైతుల సొమ్మును కాజేస్తే మిగిలిన ఆరు సంవత్సరాలు ఎంత కొల్లగొట్టారో అని అనుమానం వ్యక్తం చేశారు.కొల్లగొట్టటమే కాకుండా అధికారులను విచారణ జరపకుండా అడుగడునా అడ్డుకుంటూ,అధికార పార్టీ మంత్రులతో,స్థానిక శాసనసభ్యులతో అధికారులపై విచారణ జరగకుండా ఒత్తిడి తీసుకు వచ్చాడని,ఎట్టకేలకు అధికారులు ఈ సమస్యను చేధించి సర్ చార్జ్ నోటీసులు జారీ చేశారని అన్నారు.రైతుల సొమ్మును లెక్క చూపకుండా తన స్వప్రయోజనాలకు వాడుకున్న చైర్మెన్ ఒక్క క్షణం కూడా పదవిలో కొనసాగే అర్హత లేదని,నైతికంగా తానే వైదొలగాలన్నారు.2022 నుండి ఈ రోజు వరకు అధికారులు సంఘం లోని జమా ఖర్చులపై రీ ఆడిట్ నిర్వహిస్తే ఇంకా చాలా విషయాలు బయటకు వచ్చే అవకాశం ఉందని ఆయన అన్నారు. సర్ చార్జ్ నోటీసులు తీసుకోకుండా చైర్మెన్ స్థానిక శాసన సభ్యుల తో నోటీసులు జారీ చేసిన అధికారులపై ఒత్తిడి తీసుకు వస్తున్నాడని,మా దగ్గర పూర్తి ఆధారాలు ఉన్నాయన్నారు.ఇది రైతుల సొమ్ము అని,బాధ్యాయుతమైన పదవిలో ఉండి రైతుల సొమ్ము పై రాబందు లా వాలి పైగా మేకపోతు గాంభీర్యాలకు పోవద్దని,రైతులపై చిత్తశుద్ధి ఉంటే,దమ్ము,ధైర్యం ఉంటే పదవికి రాజీనామా చేసి, వడ్డీ తో సహా రైతుల సొమ్మును సంఘంలో జమ చేసి తాను నిర్దోషినని విచారణ జరిపించుకోవాలని చైర్మెన్ కు సవాల్ విసిరారు.కార్యాలయ సిబ్బందికి ఒక న్యాయం, చైర్మెన్ కు ఒక న్యాయం ఉండదని తక్షణమే తన పదవికి రాజీనామా చేయాలని, రికవరీ సొమ్ము జమ చేయాలని,అధికారులు దీనికి బాధ్యత వహించాలని,లేని పక్షంలో బిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో రైతులందరినీ సమీకరించి పెద్ద ఎత్తున ఆందోళనలు నిర్వహిస్తామని హెచ్చరించారు....ఈ కార్యక్రమం లో కందుల కృష్ణార్జునరావు,ఈదరా సత్యనారాయణ,కంచుగట్ల వీరభద్రం,వెన్న అశోక్ కుమార్,నక్కనబోయిన పాపారావు,నేలపట్ల సత్యనారాయణ రెడ్డి,చుంచు రామ్మూర్తి,కంసాని సత్యనారాయణ,శివారపు డాక్టర్ బాబు,తదితర నాయకులు పాల్గొన్నారు...

## ఉయ్యాలకుంట అంగన్‌వాడీ కేంద్రాన్ని సందర్శించిన పెనుగొండ సిడిపిఓ పి.ధనలక్ష్మి



నార్పల,ఆగస్టు 07 : మహిళా శిశు సంక్షేమ శాఖ డైరెక్టర్ ఆదేశాల మేరకు పక్క జిల్లాకు చెందిన పెనుగొండ ప్రాజెక్ట్ సిడిపిఓ పి.ధనలక్ష్మి నార్పల మండల కేంద్రంలోని ఉయ్యాలకుంట-3 అంగన్‌వాడీ కేంద్రాన్ని మర్యాదపూర్వకంగా సందర్శించారు.ఈ తనిఖీల్లో భాగంగా కేంద్రంలోని చిన్న పిల్లల బరువులను స్వయంగా పర్యవేక్షించిన ఆమె,అంగన్‌వాడీ కేంద్రం నిర్వహణ మరియు అంగన్‌వాడీ కార్యకర్త పనితీరుపై పూర్తి సంతృప్తిని వ్యక్తం చేశారు.అనంతరం తల్లిపాల వారోత్సవాల సందర్భంగా కేంద్రంలో ఏర్పాటు చేసిన సదస్సులో సిడిపిఓ ధనలక్ష్మి మాట్లాడుతూ..తల్లిపాల యొక్క విశిష్టతను మరియు ప్రాముఖ్యతను స్థానిక తల్లులకు వివరించారు.బిడ్డ పుట్టిన వెంటనే ముర్రుపాలు పట్టించాలని,ఇవి పిల్లల మానసిక,శారీరక ఎదుగుదలకు ఎంతగానో ఉపయోగపడతాయని ఆమె స్పష్టం చేశారు.అలాగే తల్లిపాలు ఇవ్వడం వల్ల బిడ్డకే కాకుండా,తల్లులకు కూడా రొమ్ము క్యాన్సర్,గర్భాశయ క్యాన్సర్ వంటి ప్రమాదకర వ్యాధులు రాకుండా ఉంటాయని మరియు తల్లి ఆరోగ్యానికి ఎంతో మేలు జరుగుతుందని తల్లులకు అవగాహన కల్పించారు. ఈ సదస్సులో సూపర్వైజర్ డి.వి.నారాయణమ్మ,అంగన్‌వాడీ కార్యకర్త భారతి,స్థానిక ఆరోగ్య (హెల్త్) సిబ్బంది,లబ్ధిదారులైన తల్లులతో పాటు సెక్టార్ పరిధిలోని అంగన్‌వాడీ కార్యకర్తలందరూ కలిసి తల్లిపాల వారోత్సవాల కార్యక్రమంలో ఉత్సాహంగా పాల్గొన్నారు.

## మణుగూరు ప్రాజెక్ట్ లోని శేషగిరి నగర్ అంగన్వాడి కేంద్రమును సందర్శించి తెలంగాణ స్టేట్ కమిషన్ ఫర్ ప్రొటెక్షన్ ఆఫ్ చిల్డ్రన్ రైట్స్ మెంబర్ కంచర్ల వందన గౌడ్




భద్రాద్రి కొత్తగూడెం జిల్లా పినపాక నియోజకవర్గం ఆగస్టు 07 ప్రతినిధి టీ జి ఎస్ సీ పి సీ ఆర్ (తెలంగాణ స్టేట్ కమిషన్ ఫర్ ప్రొటెక్షన్ ఆఫ్ చిల్డ్రన్ రైట్స్), హైదరాబాద్ విజిట్‌లో భాగంగా టీ జి ఎస్ సీ పి సీ ఆర్ మెంబర్ కంచర్ల వందన గౌడ్ మణుగూరు ప్రాజెక్ట్ లోని శేషగిరి నగర్ అంగన్వాడి కేంద్రమును సందర్శించి అన్నప్రాసన కార్యక్రమము నందు పాల్గొనడం జరిగింది మరియు ప్రాథమిక పాఠశాల నిర్వహణ, ప్రీ-స్కూల్ విద్యా కార్యక్రమాలు,బాలలకు అందిస్తున్న పోషకాహారం, ఆరోగ్య సేవలు, అంగన్వాడి కేంద్రంలో నిర్వహిస్తున్న రిజిస్టర్లు, బాలల హాజరు తదితర అంశాలను పరిశీలించారు. అదేవిధంగా చిన్నారులకు అందిస్తున్న పోషకాహారం నాణ్యత గురించి వివరాలు అడిగి తెలుసుకొని, చిన్నారులను ఆత్మీయంగా మాట్లాడి వారి అభ్యాసాన్ని పరిశీలించారు. తదుపరి చిల్డ్రన్ హోం (బాలికలు), మణుగూరు ను సందర్శించి,పరిసరాలను వారికి గల వసతులను పరిశీలించడం జరిగింది . బాలికల చదువులు, వారి గల నైపుణ్యాలను, ఇబ్బందుల గురించి వారిని అడిగి తెలుసుకోవడం జరిగింది. చిల్డ్రన్ హోం లో ఉంటున్న బాలికలను దండిచ వద్దని ఆదేశించడమైనది మరియు బాలికలతో స్నేహపూర్వకంగా మెలగాలని వారికి ఎటువంటి ఇబ్బందులు కలగకుండ చూసుకోవాలని సలహాలు సూచనలు చేసారు . మరియు బాలికల తో కలిసి మధ్యాహ్న భోజనం చేసారు . చిన్నారులకు అందిస్తున్న పోషకాహారం నాణ్యత గురించి వివరాలు అడిగి తెలుసుకొని, బాలికల తో ఆత్మీయంగా మాట్లాడి వారి అభ్యాసాన్ని పరిశీలించారు. అనంతరం జిల్లా కలెక్టర్ గారిని మర్యాదపూర్వకంగా కలిసి భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఆంధ్రప్రదేశ్,చత్తీస్గడ్ ,ఒరిస్సా రాష్ట్రాలతో సరిహద్దు కలిగి ఉన్న కారణంగా ఎక్కువగా వలస కార్మికులు మన జిల్లాకు రావడం మరియు బాల్య వివాహాలు ఎక్కువగా జరుగుతున్నందు వలన ఆ మూడు రాష్ట్రాల సంభందిత అధికారులతో కన్వర్జెన్స్ మీటింగ్ ఏర్పాటు చేయవలసిందిగా కలెక్టర్ గారిని కోరడం జరిగింది. ఈ కార్యక్రమం నందు జిల్లా సంక్షేమ అధికారిణి శ్రీమతి జె. యం. స్వర్ణలత లేనినా , చైల్డ్ వెల్ఫేర్ కమిటి మెంబెర్స్ , సుమిత్ర దేవి మరియు . అంబేద్కర్ , మణుగూరు ప్రాజెక్ట్ సీ డి పి ఓ జయలక్ష్మి , మణుగూరు ప్రాజెక్ట్ ఐ సీ డి ఎస్ సూపర్వైజర్లు, జిల్లా బాలల సంరక్షణ అధికారిణి శ్రీమతి. హరి కుమారి మరియు సిబ్బంది, డి సీ పి యూ సీ హెచ్ ఎల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## నారాయణపేట చేనేతకు దేశ, వి దేశాల్లో విశేష ఆదరణ.

చేనేత సంప్రదాయాన్ని భావి తరాలకు అందించాలి.....

యువత ఆధునిక మార్కెటింగ్, ఈ-కామర్స్ అవకాశాలను సద్వినియోగం చేసుకోవాలి.....

జాతీయ చేనేత దినోత్సవ వేడుకల్లో జిల్లా కలెక్టర్ పిలుపు...



నారాయణపేట జిల్లా-- ప్రతినిధి,07( నారాయణపేట జిల్లా, అంటే దేశ వ్యాప్తంగా గుర్తింపు పొందిన జీఐ ట్యాగ్ కలిగిన నారాయణపేట చే నేత చీరలేనని జిల్లా కలెక్టర్ సి. హెచ్ ప్రియాంక అన్నారు. చేనేత వృత్తి జిల్లాకు ప్రత్యేక గుర్తింపును తీసుకొచ్చిందని, ఈ గొప్ప సంప్ర దాయాన్ని భావితరాలకు అందించే బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉంద ని పేర్కొన్నారు. జాతీయ చేనేత దినోత్సవాన్ని పురస్కరించుకుని నారాయణపేట జిల్లా కేంద్రానికి సమీపంలోని సింగారం మలుపు దారి వద్ద గల వృత్తి నైపుణ్య అభివృద్ధి కేంద్రంలో చేనేత జౌళి శా ఖ ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ ముఖ్య అతిథిగా పాల్గొని చేనేత కార్మికులకు శుభాకాంక్షలు తెలిపారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ..జిల్లాలో తాను బాధ్య తలు స్వీకరించిన అనంతరం నారాయణపేట,కోటకొండ,జాజాపూ ర్ తదితర ప్రాంతాల్లోని చేనేతకుటుంబాలను సందర్శించి వారి ప నితీరును స్వయంగా పరిశీలించినట్లు తెలిపారు.చేనేత కార్మికుల ప్రతిభ,నైపుణ్యం అభినందనీయమని, వారు తయారు చేసిన చీర లను తాను కూడా కొనుగోలు చేసినట్లు వెల్లడించారు. చేనేత రం గానికి రాష్ట్ర ప్రభుత్వం సంపూర్ణ అండగ ఉంటుందని కలెక్టర్ తెలి పారు. ప్రస్తుతం చేనేత రంగం పలు సవాళ్లను ఎదుర్కొంటున్నప్ప టికీ,నారాయణపేట చేనేత ఉత్పత్తులకు దేశ, విదేశాల్లో విశేష ఆ దరణఉందన్నారు.ఇండోనేషియా మలేషియా తదితర దేశాల నుం చి ఆన్‌లైన్ ద్వారా నారాయణపే ట చీరలకు ఆర్డర్లువస్తున్నాయని పేర్కొన్నారు. ఈ అవకాశాలను మరింత విస్తరించేందుకు మార్కె టింగ్, ఈ-కామర్స్ వేదికలను సమర్థవంతంగా వినియోగించు కో వాలని సూచించారు. చేనేత కుటుంబాల యువత ను గుర్తించి వెబ్‌సైట్ నిర్వహణ, ఫోటో గ్రఫీ, సోషల్ మీడియా మార్కెటింగ్, డిజిటల్ విక్రయాలపై ప్రత్యేక శి క్షణ అందించేందుకు చర్యలు చే పడుతున్నట్లు తెలిపారు.ఇందు కోసం హైదరాబాద్,మధురై తది తర ప్రాంతాలకు శిక్షణ కోసం పం పించే ప్రణాళికను రూపొందించి నట్లు వెల్లడించారు.మహిళా సంఘాలభాగస్వామ్యం తో మార్కెటింగ్‌కు ప్రాధాన్యం.మహిళా సంఘాల ద్వారా ఉత్త మ చేనేత ఉత్పత్తులను ఎంపిక చేసి ఆన్‌లైన్ విక్రయాలకు ప్రోత్స హించనున్నట్లు కలెక్టర్ తెలిపారు దీంతో చేనేత కార్మికులకుసకాలం లో చెల్లింపులు జరిగేలా చర్యలు తీసుకుంటామని చెప్పారు.ఆధునిక చేనేత కేంద్రం త్వరలో ప్రారంభం.నారాయణపేటలో ఏర్పాటు చేసి న ఆధునిక చేనేతకేంద్రంలోమగ్గా లు, కుట్టు యంత్రాలు, డైయింగ్ యూనిట్లు ఇప్పటికే సిద్ధంగా ఉ న్నాయని కలెక్టర్ తెలిపారు. ఈ కేంద్రాన్ని త్వరలో ప్రారంభించి టె స్కో ఆధ్వర్యంలో నిర్వహించను న్నట్లు పేర్కొన్నారు.మహిళా సం ఘాల భాగస్వామ్యం తో విక్రయ కేంద్రాలను ఏర్పాటు చేసి చేనేత ఉత్పత్తుల కు మరింత విస్తృత మార్కెట్ కల్పిస్తామని తెలిపారుజీఐ ట్యాగ్‌తో నారాయణపేట చే నేతకు జాతీయ, అంతర్జాతీయ గుర్తింపు లభించిందని పేర్కొం టూ, ఈ వారసత్వాన్ని భావితరాలకు అందించేందుకు ప్రతి ఒ క్కరూ కృషి చేయాలని కలెక్టర్ పిలుపునిచ్చారు. దేశ,విదేశాల్లో పెరుగుతున్న డిమాండ్‌కు అనుగుణంగా డిజిటల్ మార్కెటింగ్, ఈ-కామర్స్ ద్వారావిక్రయాలను విస్తరించాలని సూచించారు. చే నేత కుటుంబాల యువతకు ప్రత్యేక శిక్షణ తో పాటు మహిళా సంఘాల భాగస్వామ్యంతో మార్కెటింగ్ వ్యవస్థను బలోపేతం చేయనున్నట్లు తెలిపారు.చేనేత రంగ అభివృద్ధికి ప్రభుత్వం అన్ని విధాలుగా సహకరిస్తుందని స్పష్టం చేశారు.జాతీయ చేనేత దినో త్సవం సందర్భంగానిర్వహించిన వ్యాసరచన పోటీ ల్లో విజేతలైన ప్రభుత్వ పాఠశాలల విద్యార్థిను లకు జిల్లా కలెక్టర్ బహుమతులు అందజేశారు. అలాగే పలువురు సీనియర్ చేనేత కార్మికులను శాలువాలతో సన్మానించి వారి సేవ లను అభినందించారు.ఈ కార్యక్రమంలో డీఆర్‌డీఏ పీడీ వెంకట్ రాములు,మున్సిపల్ చైర్‌పర్సన్ కొండా శ్వేతా సత్యయాదవ్, వైస్ చైర్‌పర్సన్ మంజుల, చేనేత జౌ ళి శాఖ సహాయ సంచాలకులు ద్వారక్, చేనేత సహకార సంఘా ల ప్రతినిధులు, సంబంధిత శాఖ ల అధికారులు, మహిళా సంఘా ల సభ్యులు, చేనేత కార్మికులు, యువత పాల్గొన్నారు.




## సత్తుపల్లి జే.వి.ఆర్ ఓసి దుర్గ భవాని అమ్మ వారికి సారె సమర్పణ



సత్తుపల్లి ఆర్సి/ ఆగస్టు07( ఆర్టిఐ ఎక్స్ ప్రెస్ న్యూస్):స్థానిక సత్తుపల్లి పట్టణం సింగరేణి జె.వి.ఆర్ ఓపెన్ కాస్ట్ ప్రాజెక్టులోని శ్రీ శ్రీ శ్రీ దుర్గ భవాని అమ్మవారికి సింగరేణి పి.వి.ఎన్.ఆర్ కాలనీ మహిళలు ఆషాడ మాసాన్ని పురస్కరించుకొని అమ్మవారికి సారె సమర్పించారు. ఈ సందర్భంగా అమ్మవారికి భక్తిశ్రద్ధలతో నిష్ట నియమాలతో పూజలు చేసి , పసుపు , కుంకుమ , గాజులు , పూలు , పండ్లు , పిండివంటలు , నూతన వస్త్రాలు సమర్పించారు. అనంతరం మహిళలందరూ కలిసి సామూహికంగా నైవేద్యం తయారుచేసి అమ్మవారికి అందజేసి భక్తులు ప్రసాదంగా స్వీకరించారు. అమ్మవారిని స్వయంగా ఇంటి ఆడబిడ్డలా సాకి , ప్రేమను చాటుకొని పవిత్ర సాంప్రదాయమే ఆషాడ మాస సారె అని మహిళలు పేర్కొన్నారు. ఆలయ ప్రాంగణం ఆధ్యాత్మిక శోభ సంతరించుకోవడంతో అమ్మవారి నామస్మరణతో ప్రాంగణం మొత్తం మారు మోగింది. ఈ కార్యక్రమంలో సత్తుపల్లి సింగరేణి కాలనీ మహిళ ఆడపడుచులు , సోదర సోదరీమణులు పాల్గొన్నారు.

## అంతర్ జాతీయ స్థాయిలో నారా యణ పేట జిల్లా క్రీడాకారులు.




నారాయణపేట అంతర్ జాతీయ స్థాయిలో నారా యణపేట జిల్లా క్రీడాకారులుపథ కాలు గెలుపొంది జిల్లా కు మంచి ే ఎ ం ు ు తీసుకువచ్చారని,జిల్లా కలెక్ట ర్ సిహెచ్ ప్రియాంక తెలిపారు. గతనెల 29 నుండి31వరకునేపా ల్ లో జరిగిన మిక్స్ బాక్సింగ్ పోటీలలో నలుగురు నారాయణపే ట జిల్లా క్రీడాకారులు పాల్గొని ర జిత పథకాలు సాధించడం ఇలా గే గర్వకారణం అని తెలిపారు. జిల్లా కేంద్రానికి చెందిన విశాల్ కు మార్,ధన్వాడ మండల మడిగల మూల తాండ చెందిన సంతోష్, ఊట్కూరు మండలానికి చెందిన విజయ్ కుమార్,ఊట్కూరు మం డలం లక్ష్మీపల్లి శ్రీరామ్ రజిత ప థకాలు సాధించారని తెలిపారు. ఈ సందర్భంగా కోచ్ నాన్నకు రా ము అభినందించారు. వారి కి ఖాట్మండు మేయర్ మితారామ్ ఆధ్వర్యంలో బహుమతుల పం పిణీ జరిగినట్టు తెలిపారు. ఈ కార్యక్రమంలోడీ వై ఎస్ ఓ వెంక టేష్, రఘువీర్ యాదవ్ అడ్వకే ట్ టి ఎం బి ఏ తెలంగాణ స్టేట్ లీగల్ అడ్వైజర్ కోచ్ నానక్ రా మ్ తది తరులు పాల్గొన్నారు.

# 13 గుంటల భూమిపై కన్ను!

ఐదేళ్లుగా రెవెన్యూ కార్యాలయాల చుట్టూ తిరుగుతున్న కుటుంబం.. కలెక్టర్ ఆదేశాలతో సర్వే జరిగినా చర్యలపై ప్రశ్నలు

భూ ఆక్రమణపై కఠిన చర్యలు తీసుకోవాలని కాగజ్ నగర్ ఆర్డీవో ఆఫీసులో దరఖాస్తు



కాగజ్ నగర్ ఆగస్టు 07 కొమురం భీం ఆసిఫాబాద్ జిల్లా కౌటాల మండలం తాటి నగర్ గ్రామానికి చెందిన సమాచార హక్కు కార్యకర్త తన తాత, పూర్వీకులకు చెందిన భూమిలో మిగిలిన 13 గుంటలు ఆక్రమణకు గురయ్యాయని, ఆ భూమిని తిరిగి రక్షించడంతో పాటు ఆక్రమణకు పాల్పడిన వారిపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని కోరుతూ కాగజ్‌నగర్ ఆర్డీవో కార్యాలయంలో తీవ్ర స్వరంతో దరఖాస్తు సమర్పించారు. ఐదేళ్లుగా ఈ సమస్యపై స్థానిక రెవెన్యూ అధికారులకు పలుమార్లు లిఖితపూర్వకంగా ఫిర్యాదులు చేసినప్పటికీ తగిన చర్యలు తీసుకోలేదని దరఖాస్తుదారు పేర్కొన్నారు. దీంతో తమ కుటుంబం తీవ్ర ఇబ్బందులకు గురవుతోందని ఆవేదన వ్యక్తం చేశారు.కౌటాల మండలంలోని మొగౌడ్ దగడ్ శివారులోని సర్వే నంబర్ 75లోని పూర్వీకుల భూమిలో మిగిలిన 13 గుంటలు తమ కుటుంబానికి చట్టబద్ధంగా చెందుతాయని దరఖాస్తులో పేర్కొన్నారు. చట్టబద్ధమైన అవసరాల నిమిత్తం అదే గ్రామానికి చెందిన కొట్రంగి శంకర్‌కు ఒక గుంట, కొట్రంగి జోగకు మూడు గుంటల భూమిని మాత్రమే విక్రయించినట్లు తెలిపారు. ఆ విక్రయాలను మినహాయిస్తే మిగిలిన 13 గుంటల భూమిపై తమ కుటుంబానికే హక్కు ఉండాలని స్పష్టం చేశారు.అయితే తమకు ఎలాంటి యజమాని హక్కులు లేకపోయినా కొట్రంగి శంకర్, కొట్రంగి జోగ తదితరులు మిగిలిన భూమిని ఆక్రమించి వెంచర్లుగా ఏర్పాటు చేసి కబ్జా చేశారని దరఖాస్తుదారు అన్నారు . ఈ వ్యవహారంపై గత ఐదేళ్లుగా కౌటాల మండల తహసీల్దార్ కార్యాలయంతో పాటు సంబంధిత రెవెన్యూ అధికారులకు అనేకసార్లు ఫిర్యాదులు చేసినట్లు తెలిపారు. అయినప్పటికీ ఆక్రమణలపై తగిన చర్యలు లేకపోవడంతో అధికారుల వ్యవహారశైలిపై అనుమానాలు వ్యక్తమవుతున్నాయని పేర్కొన్నారు.ఈ నేపథ్యంలో జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు జూలై 8, 2026న కౌటాల మండల సర్వేయర్, రెవెన్యూ పరిశీలకుడు తాటి నగర్ గ్రామానికి వెళ్లి భూమిని ప్రత్యక్షంగా పరిశీలించినట్లు దరఖాస్తుదారు తెలిపారు. గ్రామ పెద్దల సమక్షంలో సంబంధిత భూమిని కొలతలు వేసి, భూమి ఏ మేరకు ఆక్రమణకు గురైందో నిర్ధారించే ప్రక్రియ చేపట్టారని పేర్కొన్నారు. భూమికి సంబంధించిన సరిహద్దులను గుర్తించి పటాన్ని కూడా రూపొందించినట్లు తెలిపారు. అధికారిక సర్వే నిర్వహించిన నేపథ్యంలో ఆ నివేదిక ఆధారంగా తదుపరి చర్యలు వేగవంతం చేయాలని కోరారు.తమ కుటుంబం నిరుపేద వర్గానికి చెందినదని, రాజ్యాంగం కల్పించిన హక్కుల పరిరక్షణ కోసం తమ పూర్వీకుల ఆస్తిని కాపాడుకోవడం అత్యవసరమని దరఖాస్తుదారు పేర్కొన్నారు. ఆస్తిపై చట్టబద్ధమైన హక్కును హరించే విధంగా ఎవరైనా వ్యవహరిస్తే చట్ట ప్రకారం చర్యలు తీసుకోవాల్సిన బాధ్యత అధికారులపై ఉందని తెలిపారు.భూమి వివాదంలో భారత రాజ్యాంగంలోని 14, 21, 300ఎ, 38, 46 అధికరణలను దరఖాస్తుదారు ప్రస్తావించారు. చట్టం ముందు అందరూ సమానులేనన్న సూత్రాన్ని అధికారులు అమలు చేయాలని, చట్టబద్ధమైన అధికారం లేకుండా ఎవరినీ వారి ఆస్తి నుంచి దూరం చేయరాదని పేర్కొన్నారు. బలహీన వర్గాల హక్కులను పరిరక్షించాల్సిన బాధ్యత ప్రభుత్వ యంత్రాంగంపై ఉందని తెలిపారు.అధికారిక సర్వే నివేదిక, సరిహద్దుల పటం, యాజమాన్య హక్కులకు సంబంధించిన పత్రాలను పరిగణనలోకి తీసుకుని భూమి ఆక్రమణపై పూర్తిస్థాయి విచారణ జరపాలని దరఖాస్తుదారు డిమాండ్ చేశారు. భూమిని ఆక్రమించినట్లు విచారణలో తేలితే సంబంధిత వ్యక్తులపై చట్టప్రకారం కేసులు నమోదు చేసి చర్యలు తీసుకోవాలని కోరారు. అదే సమయంలో విధుల్లో నిర్లక్ష్యం వహించినట్లు విచారణలో తేలితే సంబంధిత రెవెన్యూ అధికారులపై శాఖాపరమైన చర్యలు చేపట్టాలని విజ్ఞప్తి చేశారు.ఐదేళ్లుగా కొనసాగుతున్న భూ వివాదంపై ఇప్పటికే అధికారిక సర్వే నిర్వహించినందున ఇకనైనా ఫైళ్లను కార్యాలయాల మధ్య తిప్పకుండా, సర్వే నివేదిక ఆధారంగా చట్టబద్ధమైన నిర్ణయం తీసుకోవాలని దరఖాస్తుదారు కోరారు. ఆక్రమణలపై నోటీసులు జారీ చేసి, భూమి హక్కులు, పాత పత్రాలు, విక్రయ పత్రాలు, సర్వే వివరాలు, సరిహద్దులను సమగ్రంగా పరిశీలించి విచారణ చేపట్టాలని విజ్ఞప్తి చేశారు. అధికారుల విచారణలో ఆరోపణలు నిజమని తేలితే బాధ్యులపై కఠిన చట్టపరమైన చర్యలు తీసుకోవాలని, తమ కుటుంబానికి చెందిన భూమిని రక్షించాలని కోరారు.ఈ వ్యవహారంలో అధికారిక సర్వే నివేదికపై రెవెన్యూ యంత్రాంగం ఎలాంటి నిర్ణయం తీసుకుంటుంది? ఐదేళ్లుగా పెండింగ్‌లో ఉన్న ఫిర్యాదులపై చర్యలు ఎప్పుడు ప్రారంభమవుతాయి? భూమి ఆక్రమణపై ఆరోపణలు ఎదుర్కొంటున్న వ్యక్తుల వాదన ఏమిటి? అనే అంశాలు ఇప్పుడు చర్చనీయాంశంగా మారాయి. సంబంధిత అధికారులు సమగ్ర విచారణ జరిపి వాస్తవాలను వెలుగులోకి తీసుకురావాలని గ్రామస్థులు కోరుతున్నారు.

Printed, Polished, Owned by BESTHA SHIVA RAMUDU & Printed UTTEJITA PRINTERS H.NO -801, BUDHAWAR PETA, KURNOOL, ANDHRA PRADESH - 518001. APTEL2023/88704 & Published at D.No.4-458, PAIGEAR, NANDAVARAM, V&P. KURNOOLD.T. (A.P)-518343,CELL:9494741301.